జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967

నిజామాబాద్ సోమవారం 7 సెప్టెంబర్ 2026 సంపుటి : 16 సంచిక : 218 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# గంజాయి... ఎంజాయి

- గంజాయి వినియోగంపై ఆందోళన
- మత్తులో జోగుతున్న యువత
- మత్తు పదార్థాలకు అలవాటుపడుతున్న యువతపై పెరుగుతున్న ఆందోళన
- సమాజంలో పెరుగుతున్న గంజాయి కేసులు
- పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో వరుసగా కేసుల నమోదు
- పోలీసులు నిఘా పెట్టి ఉక్కు పాదం మోపుతున్న ఆగని అక్రమ రవాణా
- మత్తుకు బానిసలవుతున్న యువతపై తల్లితండ్రుల ఆందోళన
- స్నేహితుల ప్రభావంతో మొదలై వ్యసనంగా మారుతున్న వైనం
- చదువు, ఉద్యోగాలు పక్కనపెట్టి మత్తు వైపు అడుగులు
- గంజాయి మత్తులో చిత్రవిచిత్రంగా ప్రవర్తిస్తున్న యువకులు..
- చదువు, ఉద్యోగాలను పక్కనపెట్టి మత్తు పదార్థాల వైపు మళ్లుతున్న యువత
- గంజాయి ముఠాలపై మరింత కఠిన చర్యలు అవసరం
- తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని నిపుణుల సూచన

**ప్రజాజ్యోతి ప్రతినిధి ప్రత్యేక కథనం**

గంజాయి... ఎంజాయి అంటూ మొదలవుతున్న సరదా చివరకు యువత జీవితాలను మత్తులోకి నెట్టేస్తోంది. ఒకప్పుడు అరుదుగా వినిపించిన గంజాయి వినియోగం, అక్రమ రవాణా వ్యవహారాలు ప్రస్తుతం పలు ప్రాంతాల్లో ఆందోళన కలిగించే స్థాయికి చేరుతున్నాయి. పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇటీవల గంజాయికి సంబంధించిన కేసులు నమోదవుతుండటం చర్చనీయాంశంగా మారింది. పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు, దాడులు నిర్వహిస్తున్నప్పటికీ గంజాయి అక్రమ రవాణా, వినియోగానికి సంబంధించిన ఘటనలు వెలుగులోకి వస్తుండటం ఆందోళన కలిగిస్తోంది.

**పోలీసుల నిరంతర నిఘా... అయినా ఆగని అక్రమ రవాణా**

గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు విస్తృతంగా నిఘా కొనసాగిస్తున్నారు. అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేయడం, సమాచారం ఆధారంగా దాడులు నిర్వహించడం, గంజాయి తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం వంటి చర్యలు చేపడుతున్నారు. అయినప్పటికీ కొందరు అక్రమ రవాణాదారులు కొత్త మార్గాలను ఎంచుకుంటూ గంజాయిని తరలిస్తున్నట్లు కేసుల ద్వారా బయటపడుతోంది. సరదాగా ప్రారంభమయ్యే గంజాయి వినియోగం చివరకు యువత జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేసే వ్యసనంగా మారుతోంది. ఒకప్పుడు అరుదుగా వినిపించిన గంజాయి - మిగతా 2లో

# బాన్సువాడ కోటలో బీఆర్ఎస్ సమరభేరి

## ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### పోచారం గ్రామాభివృద్ధిని విస్మరించారు: మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



**నస్రుల్లాబాద్, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 6:**

రాష్ట్రంలో ప్రజాపాలన అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు బాజిరెడ్డి గోవర్ధన్ తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. బాన్సువాడ నియోజకవర్గంలో కూడా ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి గ్రామాభివృద్ధిని విస్మరించి తన అనుచరుల అభివృద్ధికే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. ఆదివారం - మిగతా 2లో

# తీరు మారలే.. అధికారులు చూడలే

## ఫేరెంట్స్ ను గేటు బయట నిల్చోబెట్టడంతో అసహనం

### ఫీజుల విషయంలో వేదింపులు..? స్కూల్ ఎదుట నిరసనకు విద్యార్థి సంఘాలు సిద్ధం..?




**నస్రుల్లాబాద్, ప్రజా జ్యోతి సెప్టెంబర్ 6:**


ఆ పాఠశాల కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామంటూ వేలాది రూపాయాల ఫీజులను వసూలు చేస్తుండటంతో పాటు ఫీజుల విషయంలో విద్యార్థులను వేదిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. దీనికి తోడు విద్యార్థుల తల్లిదండ్రులను సైతం పాఠశాల లోపలికి రావడానికి వీల్లేదంటూ గేటు బయటనే నిల్చొబెట్టడంతో విద్యార్థి సంఘాల నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాఠశాల పై పలు ఫిర్యాదులు వెళ్లినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు సైతం చూడకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో స్కూల్ ఎదుట విద్యార్థి సంఘాల నాయకులు నిరసన చేసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం

కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలంలో నాలుగు ప్రైవేట్ పాఠశాలలు ఉండగా ఇందులో కొన్ని రేకుల షెడ్లలో నిర్వహించడం విమర్శలు - మిగతా 2లో

# సోయాబీన్ పంటకు పచ్చ పురుగు బెడద

**డోంగ్లి సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి)**

డోంగ్లి మండలంలో సోయాబిన్ పంటకు పచ్చ పురుగు బెడద ఎక్కువగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పూత దశ నుంచి కాయ దశలోకి మారుతున్న తరుణంలో పంటకు పచ్చ పురుగు నష్ట పరుస్తున్నాయని వాపోతున్నారు. ఖరీదైన క్రిమిసంహారక మందులు పిచికారి చేసిన పురుగు నివారణ కావడం లేదని పేర్కొంటున్నారు. వ్యవసాయ అధికారులు పంట పరిశీలించి నివారణ చర్యలు తెలియజేయాలని రైతులు కోరుతున్నారు.




# అన్నీ ఆసుపత్రుల్లో ఆన్ కాల్ డాక్టర్లే

. . . పేరుకే సూపర్ అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ అన్నీ ఆసుపత్రుల్లో ఆన్ కాల్ డాక్టర్లే

- పేరుకే సూపర్ అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్
- డ్యూటీ డాక్టర్లు లేని హాస్పిటల్స్ ఎన్నో
- ఆసుపత్రులలో అద్దె వైద్యులతో వైద్యం
- లక్షలు గుంజి ఆన్ కాల్ డాక్టర్లతో ట్రీట్ మెంట్

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):**

నిజామాబాద్ జిల్లా కేంద్రం ప్రైవేట్ ఆసుపత్రులకు అడ్డా. జిల్లా కేంద్రంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజి అనుబంధ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఉన్నప్పటికీ పేదలు అయినా పెద్దలయినా ప్రైవేట్ ఆసుపత్రులకే పరుగులు తీస్తున్నారు. సర్కారి వైద్యంపై నమ్మకం లేక కాస్లీ వైద్యానికి మొగ్గు చూపుతున్నారు. అలా అని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కుప్పలు తెప్పలుగా స్పెషాలిటీ వైద్యులు, సర్జన్ లు ఉన్నారంటే పప్పులో కాలేసినట్లే. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఇప్పుడంతా ఆన్ కాల్ డాక్టర్ల వైద్యమే కొనసాగుతుంది. అన్ కాల్ డాక్టర్ తెలుసా అయితే మీకు ఖచ్చితంగా ఆన్ కాల్ స్టాప్ గురించి తెలిసుండాలి. తెలియదా అయితే మీరు నిజామాబాద్ రావాల్సిందే. ఇక్కడ కోవిడ్ కాలంలో వైద్యులు లేకున్న కోన్ని ఆసుపత్రులు వైధ్యులు ఉన్నట్టు - మిగతా 2లో



### గ్రామాల్లో ఓటర్ల జాబితాపై ఆర్డీవో క్షేత్రస్థాయి పరిశీలన

# కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల వివరాలపై ఆరా





**ఇందల్వాయి:( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 6** ఇందల్వాయి మండలంలోని వివిధ గ్రామపంచాయతీల్లో ఓటర్ల జాబితాపై ఆర్డీవో రాజేంద్రకుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. వైద్య నాయక్ తండా, సిర్నాపల్లి, నల్లవెల్లి, గౌరవరం గ్రామపంచాయతీల పరిధిలో పర్యటించిన ఆయన గ్రామాల్లోని ఓటర్ల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తగా ఓటరుగా నమోదు కావాల్సిన అర్హులైన వారు ఎవరైనా ఉన్నారా, ఇప్పటికే ఉన్న ఓటర్ల జాబితాలో పేర్లు సక్రమంగా నమోదయ్యాయా, ఓటర్ల వివరాల్లో ఏమైనా మార్పులు లేదా తప్పులు ఉన్నాయా అనే విషయాలను అధికారులను, గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఓటర్ల జాబితాలో పేరు నమోదు, వివరాల సవరణ వంటి ప్రక్రియలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా జాబితాను మరింత పకడ్బందీగా రూపొందించవచ్చని అధికారులు తెలిపారు. ప్రజలు తమ ఓటు వివరాలను పరిశీలించుకుని, ఏవైనా లోపాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆర్డీవో రాజేంద్రకుమార్ వెంట జీపీఓ సందీప్, లింబాద్రి, రవీందర్, చరణ్, అనిత తదితరులు ఉన్నారు.



# 24 గంటల్లోనే చేదించిన బాలుడి కిడ్నాప్ కేసు





. చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగించిన సీపీ

. . . బాలుడిని ఎత్తుకెళ్లిన దంపతుల అరెస్టు

నిజామాబాద్ ప్రతినిధి , సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి): నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మాతాశిశు సంరక్షణ కేంద్రం ప్రాంగణంలో జరిగిన చిన్నారి కిడ్నాప్ ను పోలీసులు 24 గంటల్లో చేదించారు. ఆదివారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ వివరాలు వెల్లడించారు. బాల్కొండ మండలంలోని నాగాపూర్ గ్రామానికి చెందిన మహిళ కాన్పు కోసం నిజామాబాద్ లోని ఎంసీహెచ్ కు వచ్చింది. బయట ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారు లలో చిన్న వాడైనా వేదాన్ష్(3) ను రంగారెడ్డి జిల్లా మేడ్చల్ నివాసులు అయిన కోతాడి సుజాత, కోతాడి ఎల్లం అనే వ్యక్తులు చాక్లెట్ ఆశచూపి ఎత్తుకెళ్లారు. తన తమ్ముడిని మహిళ చాక్లెట్ ఇస్తానని తీసుకెళ్లిందని అతని సోదరుడు కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు అప్రత్తమై 112 కు ఫోన్ చేసి సమాచారం అందించారు. నిజామాబాద్ 1వ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. సీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు ఎంసీహెచ్ లో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించగా మహిళ వేదాన్ష్ ను తీసుకెళ్తున్న వీడియోలు స్పష్టంగా కనిపించాయి. వీడియోల ఆధారంగా రాష్ట్రపతి రోడ్డు, బస్టాండ్, రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో పరిశీలించారు. మహిళ చిన్నారిని తీసుకెళ్తున్న దృశ్యాల ఆధారంగా సంగారెడ్డి జిల్లాలోని నిజాంపేట్ గ్రామంలో బాలుడిని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేసినట్లు సీపీ తెలిపారు. చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని సూచించారు. 24 గంటల్లో బాలుడి కిడ్నాప్ కేసును చేదించిన 1వ టౌన్ ఎస్ హెచ్ వో రఘుపతి, సీసీఎస్ ఏసీపీ శ్రీశైలం ఆధ్వర్యంలోని టీం చాకచక్యంగా వ్యవహరించి సుఖాంతం చేసిందని వారిని సీపీ అభినందించారు.

# పి.ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం..





**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 06..** నిజామాబాద్ జిల్లా స్థాయిలో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (పీఆర్టీయూ) ఉపాధ్యాయ సంఘానికి జరిగిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా బోధన్ పట్టణానికి చెందిన వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు అంబెల్లి శంకర్ ఎన్నిక కావడంతో బోధన్ పట్టణ వీరశైవ జంగమ లింగాయత సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పీఆర్టీయూ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజ్ సభ్యులు, ఉపాధ్యాయులు, పూర్వం చదువుకున్న విద్యార్థులు తదితరులు అంబెల్లి శంకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన అంబెల్లి శంకర్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, విద్యారంగ అభివృద్ధికి మరింత సేవలందించాలని ఈ సందర్భంగా పలువురు సంఘ ప్రముఖులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లింగాయత్ రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షులు, న్యాయస్థాన బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు దేశాయ్, పట్టణ లింగాయత్ సమాజ అధ్యక్షులు, శ్రీ చక్రేశ్వర శివాలయాభివృద్ధి కమిటీ సభ్యులు లక్ష్మణరావు పటేల్, మాజీ కౌన్సిలర్ కర్నే హనుమంతరావు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ అంబెల్లి గంగారం, జంగమ సమాజం జిల్లా కన్వీనర్, ఆర్ యుపిపిఎస్ ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు పురాణే అజయ్ కుమార్, ఎస్వి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రవిపటేల్ తదితర పలువురు ఉపాధ్యాయులు, సమాజ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యా వికాస్ జూనియర్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు..



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 6..** బోధన్ పట్టణంలోని విద్యా వికాస్ జూనియర్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు జరుపుకున్నారు విద్యార్థులను గురువారం సన్మానించడం గురువే దైవంగా భావించాలని తల్లిదండ్రుల తర్వాత గురువే దైవం గురువు లేని విద్య గుడ్డిదని ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యావికాస్ కళాశాల చైర్మన్ ఎర్లగడ్డ శ్రీనివాస్ అన్నారు భావి భవిష్యత్తు కాలంలో విద్యార్థులే నేటి పౌరులుగా దేశానికి ఆదర్శంగా నిలవాలని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ గురుపూజోత్సవ సందర్భంగా చైర్మన్ కూడా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి మార్గంలో నడవాలని తమ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని జీవితంలో మంచి ఉద్యోగాలు సంపాదించి పుట్టిన ఊరును కన్న తల్లిదండ్రులకు విద్యార్థుల గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన అన్నారు

## టీయుసిఐ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కు తరలి వెళ్లిన కార్మిక నేతలు



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రం నుండి ఖమ్మం లో ఈరోజు జరుగుతున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా (టీయుసిఐ) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కు సిరికొండ కు చెందిన కార్మిక నేతలు తరలి వెళ్లారు ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా (టీయుసిఐ)రాష్ట్ర నాయకులు ఆర్ రమేష్ మాట్లాడుతు: దేశ వ్యాప్తంగా ట్రేడ్ యూనియన్ రంగంలో టియుసిఐ బలమైన కార్మిక సంఘం గా నిలిచింది అని ఆయన అన్నారు. రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో జరిగిన ఉద్యమాలను సమీక్షించుకొని, భవిష్యత్ ఉద్యమ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుంది అన్నారు. దేశంలో మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక, నిరంకుశ విధానాలపై బలమైన పోరాటాలను నిర్మించడానికి ఉద్యమ పోరాటాలను రూపొందించుకోవడం జరుగుతుంది అన్నారు.
జనరల్ కౌన్సిల్ కు వెళ్లిన వారిలో జిల్లా అధ్యక్షులు ఎం ముత్తేన్న, ఉపాధ్యక్షులు కె రాజేశ్వర్, వి సత్తేవ్వ, ఏ ప్రకాష్, సహాయ కార్యదర్శి ఎస్ కిషోర్, కోశాధికారి జి అరవింద్, నాయకులు ఓ ఆశన్న తదితరులు ఉన్నారు.

## స్మశానవాటికలను సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలంలోని ఈరోజు గడ్కోల్ గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పార్టీ బాజిరెడ్డి జగన్ పిలుపు మేరకు స్మశాన వాటికని సందర్శించడం జరిగింది మరియు పల్లె ప్రకృతి వనాన్ని గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలు, వరదలకు కూలిపోయిన స్మశాన వాటిక నేటికీ అదే దుస్థితిలో ఉంది. మృతులకు చివరి గౌరవం కల్పించే స్థలాన్ని కూడా పట్టించుకునే నాథుడు లేకపోవడం బాధాకరం.
బతికున్న వారి సమస్యలు పట్టించుకోకపోయినా…
చివరి మజిలీని కూడా పట్టించుకోకపోతే ఎలా?
ప్రజల అవసరాలపై దృష్టి పెట్టి, వెంటనే స్మశాన వాటికను పునర్నిర్మించాలని కోరుతున్నాం.
పల్లె ప్రకృతి వనాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు ఈరోజు గడ్కోల్ గ్రామ బిఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది మరియు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది వీటిని పునరుద్దించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గడ్కోలు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది

## సిర్నాపల్లి గడీని సందర్శించిన అధికారులు

**పురాతన చరిత్రపై ఆరా.. శీలం జానకీబాయి పాలనపై వివరాల సేకరణ**





**ఇందల్వాయి: ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 6** ఇందల్వాయి మండల కేంద్రంలోని సిర్నాపల్లి గ్రామంలో ఉన్న చారిత్రక సిర్నాపల్లి గడీని ఆర్డీవో రాజేంద్రకుమార్, తహసీల్దార్ బాలయ్య తదితర అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా గడీ చరిత్ర, నిర్మాణానికి గల కారణాలు, అప్పటి పాలనా విధానాలకు సంబంధించిన వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. సిర్నాపల్లి గడీకి శతాబ్దాల చారిత్రక నేపథ్యం ఉందని, గతంలో శీలం జానకీబాయి ఈ ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని పాలన సాగించినట్లు చారిత్రక ఆధారాలు, స్థానిక కథనాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా ఆమె పాలనా కాలంలో చెరువులు, కుంటలు, కాలువలు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టినట్లు చరిత్ర చెబుతోంది. గడీని సందర్శించిన అధికారులు అప్పటి కాలంలో శీలం జానకీబాయి నివాసం, పాలనా కార్యకలాపాలు, గడీ నిర్మాణ విశేషాలు తదితర అంశాలపై స్థానికుల నుంచి సమాచారం సేకరించారు. గడీకి సంబంధించిన పురాతన చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేంద్రకుమార్, తహసీల్దార్ బాలయ్యతో పాటు గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి... ఎంజాయి

-మొదటిపేజీ తరువాయి

వినియోగం, అక్రమ రవాణాకు సంబంధించిన ఘటనలు ప్రస్తుతం పలు ప్రాంతాల్లో ఆందోళన కలిగించే స్థాయికి చేరుతున్నాయి. పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇటీవల గంజాయికి సంబంధించిన కేసులు నమోదవుతుండటం చర్చనీయాంశంగా మారింది. పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు, దాడులు నిర్వహిస్తున్నప్పటికీ గంజాయి అక్రమ రవాణా, వినియోగానికి సంబంధించిన ఘటనలు వెలుగులోకి వస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. వెల్లడవుతోంది. గంజాయి సరఫరా చేసే వ్యక్తులపై మాత్రమే కాకుండా, దాని వెనుక ఉన్న నెట్‌వర్క్‌పై కూడా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**యువతే ప్రధాన టార్గెట్?**

గంజాయి విక్రయించే వ్యక్తులు ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుంటున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది. మొదట స్నేహితుల ఒత్తిడి, సరదా కోసం అంటూ గంజాయిని ప్రయత్నించే కొందరు క్రమంగా దానికి అలవాటు పడుతున్నారని తెలుస్తోంది. ఒకసారి మత్తు పదార్థాల వినియోగానికి అలవాటు పడితే చదువు, ఉద్యోగం, కుటుంబం వంటి విషయాలపై దృష్టి తగ్గే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**సరదాగా మొదలై... వ్యసనంగా మారితే**

'ఒక్కసారి ప్రయత్నిస్తే ఏమవుతుంది?' అనే ఆలోచనతో మొదలయ్యే అలవాటు క్రమంగా వ్యసనంగా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా కళాశాలలు, యువత ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగంపై ప్రత్యేక నిఘా అవసరం. గంజాయి వినియోగం వల్ల యువత భవిష్యత్తు దెబ్బతినకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

**పెరుగుతున్న వినియోగదారుల సంఖ్య ఆందోళనకరం**

పోలీసులు ఇంతటి నిఘా పెడుతున్నప్పటికీ గంజాయి అక్రమ రవాణా కేసులు నమోదవుతుండటం ఒకవైపు ఆందోళన కలిగిస్తుండగా, మరోవైపు గంజాయి పీల్చే యువకుల సంఖ్య పెరుగుతున్నట్లు కనిపించడం మరింత కలవరపెడుతోంది. గంజాయి అందుబాటులోకి వస్తున్న మార్గాలను గుర్తించి వాటిని పూర్తిగా నియంత్రించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**చదువుపై తీవ్ర ప్రభావం**

మత్తు పదార్థాల ప్రభావం యువత విద్యా ప్రగతిపై కూడా పడే అవకాశం ఉంది. చదువుపై శ్రద్ధ తగ్గడం, సమయపాలన లేకపోవడం, కుటుంబ సభ్యులతో విభేదాలు, ఆర్థిక ఇబ్బందులు వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ముఖ్యంగా విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా విద్యాసంస్థల్లో నిరంతర అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

**తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాలి**

తమ పిల్లల ప్రవర్తనలో అకస్మాత్తుగా మార్పులు కనిపిస్తే తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకూడదని నిపుణులు సూచిస్తున్నారు. స్నేహితుల వర్గం, బయట గడిపే సమయం, చదువుపై ఆసక్తి తగ్గడం వంటి అంశాలను గమనిస్తూ పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడాలని సూచిస్తున్నారు. సమస్య మొదటి దశలోనే గుర్తిస్తే యువతను మత్తు బారినుంచి బయటకు తీసుకురావడం సులభమవుతుంది.

**గంజాయి మూలాలపై ఉక్కుపాదం అవసరం**

గంజాయి సరఫరా చేస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, దాని మూలాలను గుర్తించి సరఫరా వ్యవస్థను పూర్తిగా ఛేదించాల్సిన అవసరం ఉంది. కేవలం గంజాయి పట్టుబడినప్పుడే కేసులు నమోదు చేయడం కాకుండా, సరఫరా చేసే వ్యక్తులు, మధ్యవర్తులు, వినియోగదారుల మధ్య ఉన్న సంబంధాలను గుర్తించి నెట్‌వర్క్‌ను ఛేదించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. మత్తు పదార్థాల ప్రభావం యువత విద్యా ప్రగతిపై కూడా పడే అవకాశం ఉంది. చదువుపై శ్రద్ధ తగ్గడం, సమయపాలన లోపించడం, కుటుంబ సభ్యులతో విభేదాలు, ఆర్థిక ఇబ్బందులు వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ముఖ్యంగా విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా విద్యాసంస్థల్లో నిరంతర అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

**యువత భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత అందరిదీ**

యువత దేశానికి, సమాజానికి భవిష్యత్ బలంగా నిలవాల్సిన సమయంలో మత్తు పదార్థాల వైపు మళ్లడం ఆందోళనకర పరిణామం. పోలీసులు తమ నిఘాను మరింత పెంచడంతో పాటు, ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు. అదే సమయంలో యువతకు క్రీడలు, విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి సానుకూల మార్గాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. మొత్తంగా గంజాయికి సంబంధించిన కేసులు వరుసగా వెలుగులోకి వస్తుండటం, పోలీసులు నిఘా ముమ్మరం చేసినప్పటికీ అక్రమ రవాణా పూర్తిగా నియంత్రణలోకి రాకపోవడం, గంజాయి పీల్చే యువత సంఖ్య పెరుగుతున్నట్లు కనిపించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. యువత భవిష్యత్తును మత్తు మాయలో పడకుండా కాపాడేందుకు పోలీసుల కఠిన చర్యలతో పాటు కుటుంబాలు, విద్యాసంస్థలు, ప్రజలు సమిష్టిగా బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. యువత దేశానికి, సమాజానికి భవిష్యత్తు బలంగా నిలవాల్సిన సమయంలో మత్తు పదార్థాల వైపు మళ్లడం ఆందోళనకర పరిణామం. పోలీసులు నిఘాను మరింత పెంచడంతో పాటు, ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు. అదే సమయంలో యువతకు క్రీడలు, విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి సానుకూల మార్గాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

# 65 ఏళ్ల జ్ఞాపకాలకు అపూర్వ సంగమం.





**ఏఆర్పీ క్యాంప్ పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.**

**65 బ్యాచ్‌లకు చెందిన 1,500 మంది పూర్వ విద్యార్థుల కలయిక..**

**గురువులకు ఘన సన్మానం.**

**ఎడపల్లి, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి):** ఒకే పాఠశాల.. 65 ఏళ్ల విద్యా ప్రస్థానం.. వేలాది మంది విద్యార్థులు.. తరగతి గదుల్లో మొదలైన స్నేహాలు.. కాలం గడిచినా చెదరని అనుబంధాలు.. ఇలా ఆరు దశాబ్దాల మధుర జ్ఞాపకాలకు నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఏఆర్పీ క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికగా నిలిచింది. ఆదివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగింది.

**65 బ్యాచ్‌లు.. 1,500 మంది పూర్వ విద్యార్థులు**

1959లో ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో ప్రారంభమైన ఈ పాఠశాల 65 ఏళ్ల విద్యా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఈ సమ్మేళనానికి 1959 నుంచి 2023 విద్యా సంవత్సరం వరకు వివిధ బ్యాచ్‌లకు చెందిన సుమారు 1,500 మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఉద్యోగ, వ్యాపార, ఉపాధి రీత్యా దేశ, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా తరలివచ్చి తమ బాల్య స్నేహితులను కలుసుకున్నారు. దశాబ్దాల తర్వాత ఒకరినొకరు చూసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా పలకరించుకుంటూ, అప్పటి తరగతి గదులు, ఆటలు, అల్లరి, గురువుల మందలింపులు, స్నేహితులతో గడిపిన మధుర క్షణాలను గుర్తుచేసుకున్నారు. వయసు మీద పడినా చిన్ననాటి మిత్రులను కలిసిన ఆనందంతో పలువురు భావోద్వేగానికి గురయ్యారు. పాత జ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు.

**నాటి గురువులకు ఘన సన్మానం**

తమకు విద్యాబుద్ధులు నేర్పి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు మార్గనిర్దేశం చేసిన నాటి విశ్రాంత ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.




శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలు అందజేసి గురుభక్తిని చాటుకున్నారు. అనంతరం ఉపాధ్యాయుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులను సైతం ఘనంగా సన్మానించి వారి సేవలను గుర్తుచేసుకున్నారు.

**పాఠశాలపై అభిమానంతో రూ.7 లక్షలతో భవనం పునర్నిర్మాణం**

తమ జీవితానికి పునాది వేసిన పాఠశాలపై పూర్వ విద్యార్థులు చూపిన అభిమానం ప్రత్యేకంగా నిలిచింది. పాఠశాల పాత భవనం శిథిలావస్థకు చేరడంతో పూర్వ విద్యార్థులంతా తలా కొంత విరాళం అందించి సుమారు రూ.7 లక్షల వ్యయంతో భవనాన్ని పునర్నిర్మించారు. తాము చదువుకున్న విద్యాలయానికి ఏదైనా చేయాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది.

**పరిమిత వసతుల నుంచి ప్రభుత్వ పాఠశాలగా..**

1959లో పరిమిత వసతులతో ప్రారంభమైన ఈ విద్యాలయంలో తొలినాళ్లలో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూనే విద్యాబోధన కొనసాగించారు. అనంతరం పాఠశాల ఎయిడెడ్ విద్యాసంస్థగా మారింది. దశలవారీగా తరగతులు విస్తరించి పదో తరగతి వరకు విద్యాబోధన కొనసాగింది. 2001లో పాఠశాల పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చింది. బ్రాహ్మణపల్లి, వడ్డేపల్లి, అంబం, దుబ్బా తండా, జైతాపూర్, జమ్లం, పెంటాకలాన్, బర్దిపూర్, భూలక్ష్మి క్యాంప్, పెగడపల్లి, సాటాపూర్, నీల క్యాంప్, కందకుర్తి, వీరన్నగుట్ట, ఎడపల్లి తదితర గ్రామాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు.

**విద్యాలయ రుణం తీర్చుకున్న పూర్వ విద్యార్థులు.**

తమ జీవితానికి బాటలు వేసిన పాఠశాలను మరువకుండా పూర్వ విద్యార్థులు చేపట్టిన సేవా కార్యక్రమాలు అందరి దృష్టిని ఆకర్షించాయి. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తూ భవనాన్ని పునర్నిర్మించడం ద్వారా విద్యాసంస్థపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. చదువు నేర్పిన పాఠశాలకు తిరిగి ఏదైనా చేయాలనే స్ఫూర్తిని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

**చరిత్రలో నిలిచిపోయేలా సమ్మేళనం.**

65 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా వివిధ బ్యాచ్‌లకు చెందిన ఇంతమంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం ఈ సమ్మేళనానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. తలలు పండిన వయసులోనూ బాల్య స్నేహాలను గుర్తుచేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణమంతా సందడి, నవ్వులు, ఆత్మీయ పలకరింపులతో నిండిపోయింది. ఒకప్పుడు కలిసి చదువుకున్న మిత్రులు మళ్లీ ఒక్కచోట చేరడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ అపూర్వ సమ్మేళనం పూర్వ విద్యార్థుల హృదయాల్లో చెరగని జ్ఞాపకంగా నిలిచిపోయింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు తోట రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి రాజశేఖర్, రిటైర్డ్ జడ్జి హజార్ హుస్సేన్, రిటైర్డ్ జైలు సూపరింటెండెంట్ జహీరా బేగం, రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ రావు, ఆనంద్ రావు, కొమురయ్య, సుశీల, జయసాగర్, అమీర్ అమర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు రేపు ధర్నా

**ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన**




**ప్రజాజ్యోతి,బాల్కొండ ప్రతినిధి , సెప్టెంబర్ 6:** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ సంయుక్త కార్యాచరణ సమితి, డీఎస్పీ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన ధర్నా నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన సుమారు రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఈ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఆగస్టు 31న రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌కు కూడా వినతిపత్రం సమర్పించినట్లు పేర్కొన్నారు. వినతిపత్రం సమర్పించి వారం రోజులు గడిచినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన ధర్నా చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, విద్యావంతులు, ప్రజాస్వామ్యవాదులు, న్యాయవాదులు, వైద్యులు, కుల సంఘాల నాయకులు హాజరై విద్యార్థులకు మద్దతుగా నిలవాలని వారు కోరారు.

# ఏకగ్రీవంగా ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ



**ధర్పల్లి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 6** మండల కేంద్రంలోని మాదిగ సంఘం హాల్ లో ఆదివారం రోజు ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మాసాయిపేట యాదగిరి రూరల్ ఇన్చార్జి గంధమల నాగభూషణం ధర్పల్లి మండల ఇన్చార్జి నక్క రాజేందర్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగల హక్కుల సాధన కోసం గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్ ను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు ధర్పల్లి ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షునిగ పూసిన భాస్కర్ ?ఉపాధ్యక్షుడు నూత్పల్లి కిరణ్ ప్రధాన కార్యదర్శిగ తెడ్డు సాయికుమార్ కార్యదర్శి తెడ్డు రవి సహాయ కార్యదర్శి పూసిన సందీప్ కోశాధికారి ఒడ్డెటి సుమన్ అధికార ప్రతినిధి రాంచందర్ సభ్యులుగ సిరికొండ గణేష్ ?మేతరి నర్సయ్య తేడ్డు శ్రీనివాస్ నూత్పల్లి భూమయ్య గుండా విజయ్ నల్లూరి గంగనర్సయ్య లను ఎన్నుకున్నారు

# కెసిఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటికి వస్తేనే రాష్ట్రఅభివృద్ధి కనిపిస్తుంది

**డిసిసి ప్రధాన కార్యదర్శి**



**నిజామాబాద్ రూరల్, ప్రజా జ్యోతి** డిచ్ పల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బి ఆర్ ఎస్ పార్టీ నిందలు వేస్తుంది అభివృద్ధి అంటేనే కాంగ్రెస్.. రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేయి రోజులు ప్రజా పాలన విజయవంతం అయింది జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి పొ లసాని శ్రీనివాస్, ఆధ్వర్యంలో డిచ్పల్లి మండల కేంద్రంలో డిచ్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబర్ సింగ్ రాథోడ్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఆదివారం రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పొలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరంలో అధికారంలో ఉండి ఏం సాధించక ప్రజలను దోచుకుందని ఫామ్ హౌస్ కే పరిమితమై కేసీఆర్ లక్షల కోట్ల అప్పు చేశాడని ఆరోపించారు. అప్పులు తీర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెయ్యి రోజుల పాలనలో ఎంతో అభివృద్ధి సాధించి ప్రజల సంక్షేమం కొరకు పాటుపడుతున్నాడని అన్నారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ 2034 వరకు అధికారంలో ఉంటుందని ఇది గమనించి బి ఆర్ఎస్ పార్టీ వాళ్లు భయపడుతున్నారని అన్నారు.. తెలంగాణ రాష్ట్రము ఇచ్చింది సోనియా గాంధీ. రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి నాయకత్వం మరియు రూరల్ శాసనసభ్యులు డాక్టర్ భూపతి రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని డిచ్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబర్ సింగ్ రాథోడ్ అన్నారు. పారదర్శకమైన పాలన అందిస్తూ అన్ని వర్గాల వారికి అన్ని పార్టీల వారికి ఇంద్రమ్మ ఇల్లు పెన్షన్లు ఉచిత విద్యుత్తు రైతు భరోసా కల్యాణ లక్ష్మి పథకాలు నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దేనాన్ని అన్నారు.. ప్రజలు గమనిస్తున్నారని ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఆదరిస్తున్న విషయం చూసి బి.ఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుంద ని అన్నారు. డిచ్పల్లి విండో చైర్మన్ రామచంద్ర గౌడ్ మాట్లాడుతూ వెయ్యి రోజుల పాలన ప్రజల సౌకర్యం కోసం నిరంతరం పథకాలు అందిస్తూ ప్రజలకు చేరువవుతుండగా రాష్ట్ర ముఖ్యమంత్రిపై నిందలు వేయడం కాంగ్రెస్ పార్టీని బురద జల్లడమే పనిగా బి ఆర్ఎస్ పార్టీమసలు తోందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ప్రజలు ఆదరిస్తున్నారని మళ్ళీ 2034 వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా కార్యదర్శి డాక్టర్ సాదుల్లా, డాక్టర్ జహుర్, బూససుదర్శన్ నడిపెల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు అమీర్, సురేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, సతీష్ రెడ్డి, శక్కరి కొండ సాగర్, సర్పంచులు రాహుల్ సింగ్, లక్ష్మణ్ నాయకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# దళితులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలి

-- ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకుడు.. వంగపల్లి శ్రీనివాస్



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి)** దళితులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎంఆర్పీఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం దళితులకు తీరని నష్టం చేస్తున్నాయని వెంటనే అంబేద్కర్ అభయహస్తం కింద 12 లక్షల రూపాయలు దళితులకు ఇవ్వకపోతే ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని ఆయన హెచ్చరించారు అంబేద్కర్ అభయాస్తం పథకంలో రూ.12 లక్షలు అర్హులైన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అక్టోబర్ నెలలో ఎమ్మార్పీఎస్ మహాదీక్ష చేపడుతుందని దీక్ష ద్వారా రేవంత్ రెడ్డి సర్కార్ పై మాదిగల సత్తా చూపుతామని హెచ్చరించారు.అలాగే అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పిస్తామని గత ప్రభుత్వంలో గుంజుకున్న భూములను ఇప్పిస్తామని చెప్పిన హామీ ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదని పాలన సౌలభ్యం కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు కింది వరకు చేరాలని ఉద్దేశంతో మాదిగ మాల ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయకపోగా ఉన్న ఎస్సీ కార్పొరేషన్ నుండి మూడేళ్లలో ఒక్క రూపాయి కూడా దళితులకు రుణ సౌకర్యం కల్పించలేదని పేర్కొన్నారు.రాజీవ్ యువ వికాస పథకం ఎందుకు మూలాన పడేసారు.. దరఖాస్తు దారులని ఎందుకు మభ్యపెట్టాలని చూస్తున్నారని ప్రభుత్వాన్ని నీలాదీశారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు వెంకటేష్ , జిల్లా అధ్యక్షులు కొత్తూరి సాయిలు, దుబ్బాక లక్ష్మీ నారాయణ, దామెర రాజేష్, మల్లమారి స్వామి, దుబ్బాక నారాయణ , కొత్తూరి రవి, మార్గాల నవీన్, స్వామి, పొత్తిగిని కిరణ్, సుంచుగల్ల రాజేష్, బాలకృష్ణ, చిన్నోల లక్ష్మయ్య, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

- వారంతా చిన్ననాటి స్నేహితులు
- 29 ఏళ్ల తర్వాత ఒక్కచోట
- ఆత్మీయంగా పలకరించుకున్నారు.




**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి)** 1996--97 విద్యా సంవత్సరంలో 7వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. లింగంపేట్ మండలంలోని నల్లమడుగు గ్రామ పాఠశాలలో ఏడవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు 29 ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా అప్పటి విద్యార్థులు, ఉపాధ్యాయులు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకొని తమ విద్యాభ్యాసం, అప్పటి అనుభవాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.ప్రస్తుతం ఎవరెవరు ఏ పరిస్థితుల్లో ఉన్నారో తెలుసుకుని సైతం ఆనందాన్ని వ్యక్తం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ స్నేహబంధాన్ని మరోసారి చాటుకున్నారు. 29 ఏళ్ల అనంతరం జరిగిన ఈ అపూర్వ సమ్మేళనం అందరిలో ఆనందాన్ని నింపింది.

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

-- ఎస్సై టీ. మురళి





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి)** గణేష్ ఉత్సవాల గురించి అన్నారం గ్రామంలో సర్పంచ్ ఉప సర్పంచ్ , గ్రామ పెద్దలు, మరియు యూత్ వారు అందర్నీ గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని అలాగే గ్రామంలో దొంగతనాలు జరుగుచున్నవని ప్రతి ఇండ్లలో తాళం వేసి వేరే గ్రామం కి వెళ్ళినప్పుడు ఇంటిలో ఎలాంటి ఆభరణాలు గాని డబ్బులు గానీ బీరువాలో పెట్టి వెళ్ళకూడదని డబ్బు బంగారం లాకర్లో పెట్టుకొని వెళ్లాలని లేదా తాళం వేయకుండా ఇంటిలో ఒక వ్యక్తి నుంచి వెళ్లాలని లేదా తాళం వేసినా ఇండ్లు మాకు ముందు జాగ్రత్తగా చెప్పాలని కోరడమైనది. తాళం వేసిన ఇంటిలో చోరీ జరుగుతున్నది దాని గురించి ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు పెట్టుకోవాలని తెలిపడం జరిగింది.

# బాలాజీనగర్ తాండలో ఘనంగా తీజ్ ఉత్సవాలు



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -6 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీనగర్ తాండలో ఆదివారం తీజ్ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. బంజారాలు భక్తి శ్రద్ధలతో తీజ్ పండుగను తమ సంప్రాదాయం ప్రకారం ప్రత్యేక బుట్టల్లో గోదుమలను వేసి నిత్యం ఉదయం, సాయంత్రం నీళ్లు పోసి,ఆ బుట్టలను బతుకమ్మలుగా భావించి నిత్యం ఆటపాటలతో పూజలు చేశారు. తొమ్మిదో రోజు మహిళలు మొలకెత్తిన ఆబుట్టలను నెత్తిన పెట్టుకొని సంప్రాదాయబద్దంగా నృత్యాలు చేస్తూ ఆటపాటలతో కాలువలకు వెళ్లి బుట్టలను నిమజ్జనం చేశారు. తీజ్ ఉత్సవాల్లో తాండ పెద్దలు, పెళ్లికాని యువతీలు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# కోదండరామచంద్ర స్వామి ఆలయానికి దాతల చేయూత





**గాంధారి, సెప్టెంబరు 06 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం తిప్పారం తండాలో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ కోదండరామచంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు చేయూతనందించారు. మాజీ జడ్పీటీసీ హరాలే తానాజీ రావు ఆధ్వర్యంలో పోతంగల్ గ్రామానికి చెందిన కోశెట్టి కిషన్ రూ.25 వేల విరాళాన్ని భక్తిశ్రద్ధలతో అందజేశారు. అలాగే తిప్పారం తండాకు చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ మంజ సీతారాం (తండ్రి శంకర్) రూ.11,100 విరాళంగా అందించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. సీతారాముల వారి దివ్య ఆశీస్సులు దాతల కుటుంబాలపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి తమవంతు సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిప్పారం తండా పీఏసీఎస్ డైరెక్టర్ బిషన్‌లాల్, సర్పంచ్ గంగారాం, ఉప సర్పంచ్ మంజ గోపాల్, టికారం, పెంటయ్య, తాన్సింగ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ దొల్లు సాయిలు, దేవేందర్, ఉగిలే రాజులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఓటర్ల నమోదు, ఓటరు వివరాల సవరణపై అవగాహన సదస్సు



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 6(ప్రజా జ్యోతి )** నూతన ఓటర్ల నమోదు, ఓటరు వివరాల్లోని తప్పిదాల సవరణపై అవగాహన కల్పించేందుకు ఫారం నంబర్లు 6, 7, 8కు సంబంధించిన ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ఎల్లారెడ్డి మున్సిపాలిటీ రెండో వార్డు పరిధిలోని 259వ పోలింగ్ బూత్ ప్రాంతంలో ఆదివారం నిర్వహించారు. ఆర్డీవో అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, తహసీల్దార్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, ఫారం నంబర్ 6 ద్వారా 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతీ యువకులు నూతన ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఫారం నంబర్లు 7, 8 ద్వారా ఓటరు జాబితాలోని వివరాల్లో అవసరమైన సవరణలు, అభ్యంతరాలు లేదా ఇతర మార్పుల కోసం నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రతి ఓటరు బాధ్యతగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన నోటీసులు అందిన వెంటనే అవసరమైన ధ్రువపత్రాలను సంబంధిత బీఎల్ఓలకు సమర్పించి, ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు మూలస్తంభమని పేర్కొంటూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో పేరు, వయస్సు, చిరునామా లేదా ఇతర వివరాల్లో తప్పిదాలు ఉంటే సకాలంలో సరిదిద్దుకోవాలని సూచించారు.కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు మంచిర్యాల విద్యాసాగర్, ఆర్ఐ భరత్ కుమార్, బీఎల్వో రేఖ, కాంగ్రెస్ నాయకులు రఫీక్, తమ్మల శ్యాంసుందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# అన్నీ ఆసుపత్రుల్లో ఆన్ కాల్ డాక్టర్లే

-మొదటిపేజీ తరువాయి

చూపిస్తు వైద్యం చేయ్యాల్సి వచ్చినప్పుడు ఆన్ కాల్ లో వైద్యుడిని రప్పించి వైద్యం చేస్తుంటారు ఇధి ఎక్కడైనా జరుగుతుంది. దానిని అన్ కాల్ డాక్టర్ అంటారు. ఎందుకంటే సిబ్బంది కోరత ఉండదు కాని క్వాలిఫై వైద్యుడు దోరకలంటే అన్ని సమయాల్లో సాధ్యం కాదు. సూపర్ స్పెషాల్టి??మల్టి స్పెషాల్టి ఆసుపత్రులు అని బోర్డులు తగిలించుకోని పెద్ద పెద్ద ఆసుపత్రులను నిర్వహించే మెనేజ్ మెంట్ సంస్థలు ఆన్ కాల్ ప్రాతిపాధికన సినియర్ రెసిడెంట్ వైద్యులు??పిజీ విద్యార్థులు??ఇతర ఆసుపత్రులలో పనిచేసిన వారిని అద్ధె ప్రాతిపాధికన( తగిన రూసుం) చెల్లించి వైద్య సేవలకు వాడుకుంటారు. దానిని వైద్య పరిభాషాలో అన్ కాల్ డాక్టర్ అంటారు.

**అన్ కాలే డాక్టర్ వైద్య సేవల్లో మతలబు ఉంది**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో డజన్ల కొద్ది సూపర్ స్పెషాలిటీ, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉన్నాయి. ఆయా ఆసుపత్రుల్లో సూపర్ స్పెషాలిస్టు వైద్యులు మాత్రం లేరు. ఉన్న వారిలో చాలా మంది ప్రభుత్వ కళాశాలలు, పీజీ చదువుతున్న వారు కొందరైతే మిగిలిన వారు ఎస్ఆర్ లు ఉన్నారు. వారు తమ చదువు పూర్తయిన తర్వాత వెళ్లిపోయేందుకు గాను ఆసుపత్రులలో పార్ట్ టైంగా పని ఎక్కువ పని చేస్తున్న వారే ఉన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పని చేస్తున్న అసిస్టెంట్ , అసోసియేట్, సీనియర్ ప్రొఫెసర్ల దవఖానాలో వారందరినీ ఆన్ కాల్ డ్యూటీలో నియమించుకున్నారు. వారు ఫోన్ కు అందుబాటులో ఉండి వైద్య సేవలందించడం వారి ప్రత్యేక డ్యూటీ. అంటే నగరంలోని నాలుగైదు ఆసుపత్రులలో పని చేయడంతో వారు ఎప్పుడు ఎవరి దగ్గర ఉంటారనేది, ఎక్కడ వైద్య సేవలందిస్తారనేది ఎవరికి తెలియదు. దానితో ఆన్ కాల్ లో వారిని రప్పించుకుని వైద్య సేవలు అందించడం పరిపాటిగా మారింది.

**. . . ఆన్ కాల్ వైద్యం చాలా కాస్లీ గురు**

నిజామాబాద్ నగరంలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులలో డాక్టర్లు లేకున్నా వైద్య సేవలందిస్తున్నఆసుపత్రులకు కొదవ లేదు. వారు ఎంబీబీఎస్ చదవకున్నా ఆసుపత్రి నిర్వాహణ(మేనేజ్ మెంట్) బాధ్యతలు చూసుకుంటూ ఆసుపత్రులను నడుపుతున్నారు. మెడికల్ లా మాదిరిగానే ఒకరిద్దరు ఎంబీబీఎస్ వైద్యులను తమ రెగ్యులర్ డాక్టర్ గా పేర్కొంటూ లైసెన్స్ లు తీసుకుని వారు లేకుండానే ఆసుపత్రిని నడిపిస్తున్నారు. నిజామాబాద్ నగరంలోని ఖలీల్ వాడి, ద్వారక్ నగర్, ప్రగతినగర్, సరస్వతినగర్, బోధన్ రోడ్డు, ఖిల్లా రోడ్డులోని ఆసుపత్రులలో ఆన్ కాల్ డాక్టర్లే కనిపిస్తారు. ఎందుకంటే ఆసుపత్రి బోర్డులపై ఉన్న డాక్టర్లకు, వైద్య సేవలందించే డాక్టర్లకు పొలిక ఉండదు. కేవలం ఆర్ఎంపీ, పీఎంపీల ద్వారా వచ్చే రిఫర్ కేసులకు వైద్యం చేస్తూ లక్షలు గుంజుతున్నారు. సీరియస్ కేసులను తీసుకుని కాలాతీతం అయిన తర్వాత తమతో వైద్యం సాధ్యం కాదని చేతులెత్తేస్తున్నారు. చివరి గడియల్లో హైదరాబాద్ కు తీసుకెళ్లినా క్రిటికల్ కేర్ కేసులను వదిలించుకోవడం నిత్యతంతుగా మారింది. వైద్య ఆరోగ్య శాఖ చేస్తున్న తనిఖీలు ఉత్తిత్తి తనిఖీలే అని చెప్పాలి. ఆసుపత్రులలో రెగ్యులర్ వైద్య లేకుండా ఆన్ కాల్ పై వైద్యం జరుగుతున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న వారికి కూడా ప్రైవేట్ ఆసుపత్రులలో ఉండడమే అక్కడ కూడా ఆన్ కాల్ వైద్యులు పని చేస్తుండడమే కారణం.

# తీరు మారలే.. అధికారులు చూడలే

-మొదటిపేజీ తరువాయి

దారిస్తుంది. మరికొన్ని పాఠశాలలు ఫేరెంట్స్ సైతం గేటు బయటే నిల్చొబెడుతున్నట్లు తెలుస్తుంది. ఇదేమిటని ప్రశ్నిస్తే.. విద్యార్థుల భద్రత అంటున్నారని., కానీ ఇక్కడ ఫీజుల విషయంలో విద్యార్థులను ఎండలో నిల్చొబెడుతూ ఇబ్బందులు పెడుతుండటం, ఇతర విషయాలు బయటకు తెలియనివ్వకుండా ఇలా వ్యవహరిస్తున్నారనే విమర్శలు సైతం ఉన్నాయి.

**నిరసనకు సిద్ధమవుతున్న విద్యార్థి నాయకులు..?**

నిబందనలు విస్మరిస్తున్నా ఆ పాఠశాలపై ఇప్పటికే విద్యాశాఖ అధికారులు సైతం ఫిర్యాదు సైతం వెళ్లినా పట్టించుకోవడం లేదనే బహిరంగ విమర్శలు ఉన్నాయి. దీంతో విద్యార్థి సంఘాల నాయకులు ఆ పాఠశాల ఎదుట నిరసన తెలిపేందుకు పలు విద్యార్థి సంఘాల నాయకులు సిద్ధమవుతున్నారు. గతంలో సైతం పలువురు ఫెరెంట్స్ ఈ పాఠశాల తీరుపై నిరసనలు తెలిసిన ఘటనలు సైతం ఉన్నాయి. ఇప్పటికైనా విద్యశాఖ అధికారులు నిబంధనలు విస్మరిస్తుందని, ఈ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని, లేనిచో తాము విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పాఠశాల ఎదుట నిరసన తెలుపుతామని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. మరీ అధికారులు ఈ పాఠశాల తీరును సరిచేస్తారా..? లేక అలాగే వదిలేస్తారా..? అనేది వేచి చూడాల్సిందే.

# కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం





**డోంగ్లి సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జుక్కల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా డోంగ్లి మండలంలోని మారేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు పర్యటించి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై నిరసన వ్యక్తం చేశారు. ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసి పల్లె ప్రకృతి వనాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో అభివృద్ధి పనులు మందగించాయని, పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వానంగా మారాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. గ్రామాల్లో పేరుకుపోయిన చెత్త, సక్రమంగా నిర్వహణకు నోచుకోని పారిశుద్ధ్య వ్యవస్థ కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జైపాల్ దేవీదాస్ యాదవరావు గంగారం మధుగొండ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం ముగింపు వేళ..

# శ్రీ విట్టల్ రుక్మిణి మందిరంలో మహా అన్నదానం

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నప్రసాద వితరణ**

**శ్రీ ద్రోణవల్లి లక్ష్మి--సతీష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం**

**భక్తులు, భజన మండలి సభ్యులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆలయ కమిటీ పిలుపు**




**బీర్కూర్ , ప్రజాజ్యోతి సెప్టెంబర్ 6:** శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా బైరాపూర్ గ్రామంలోని శ్రీ విట్టల్ రుక్మిణి మందిరం భక్తిశ్రద్ధలతో సందడిగా మారనుంది. శుభ సోమవారం, శ్రావణమాసం ముగింపు రోజు కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. శ్రావణమాసం మొత్తం భక్తులు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటూ పూజలు నిర్వహించారు. మాసం చివరి రోజును పురస్కరించుకుని శ్రీ విట్టల్ రుక్మిణి స్వామివారికి ప్రత్యేక పూజలు, భజనలు, నామస్మరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తుల ఆధ్యాత్మిక భావనకు అనుగుణంగా ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారు.

### అన్నదానం మహాదానం

శ్రీ విట్టల్ రుక్మిణి మందిరంలో నిర్వహించనున్న అన్నదాన కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. శ్రీ ద్రోణవల్లి లక్ష్మి--సతీష్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాన్ని అందించనున్నారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, భక్త భజన మండలి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### నామస్మరణతో మార్మోగనున్న ఆలయం

శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొననుంది. భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ విట్టల నామస్మరణతో ఆలయాన్ని మార్మోగించనున్నారు. భజన మండలి సభ్యులు భజనలు, కీర్తనలతో భక్తులను ఆధ్యాత్మిక భావనలోకి తీసుకెళ్లనున్నారు. స్వామివారి దర్శనం, ప్రత్యేక పూజలు, భజనలు, అనంతరం అన్నప్రసాద స్వీకరణతో శ్రావణమాసం ముగింపు వేడుకలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించనున్నాయి.

### ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

ఈ పవిత్ర కార్యక్రమానికి బైరాపూర్ గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు, భక్త భజన మండలి సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించాలని ఆలయ కమిటీ అధ్యక్షులు ద్రోణవల్లి సతీష్ కోరారు. భక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా నిర్వహించే ఈ అన్నదాన కార్యక్రమం భక్తుల సహకారంతో విజయవంతంగా కొనసాగాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. భక్తి, సేవా భావంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# బాన్సువాడ కోటలో బీఆర్ఎస్ సమరభేరి

-మొదటిపేజీ తరువాయి

నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో బాన్సువాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్య సమస్యలపై నిర్వహించిన 'సమరభేరి' నిరసన కార్యక్రమానికి బాజిరెడ్డి గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలోని మురుగునీటి కాలువలు, శిథిలావస్థకు చేరిన గ్రామపంచాయతీ భవనం, నర్సరీ తదితర ప్రాంతాలను పరిశీలించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు.



### శిథిల భవనంలో పంచాయతీ పాలన ఎలా?

నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనం ప్రమాదకర స్థితికి చేరినా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితిలో పంచాయతీ సిబ్బంది భయాందోళనల మధ్య విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. భవనం కూలి సిబ్బంది ప్రాణాలకు ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. గతంలోనే గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ పనులు ముందుకు సాగకపోవడం బాధాకరమన్నారు. ప్రజలకు సేవలందించాల్సిన పంచాయతీ కార్యాలయమే శిథిలావస్థలో ఉంటే గ్రామాభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కారణాలతో గ్రామానికి రావాల్సిన నిధులను అడ్డుకోవడం సరికాదని, సర్పంచ్ తమకు అనుకూలంగా లేరనే కారణంతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.

### మురుగునీటి కాలువలతో ప్రజల ఇక్కట్లు

గ్రామంలోని పలు ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బాజిరెడ్డి అన్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. వర్షాకాలంలో మురుగునీరు రోడ్లపైకి చేరితే ప్రజలకు మరింత ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందన్నారు.

### కేసీఆర్ పాలనలో గ్రామాలకు ప్రాధాన్యం

బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేశామని బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. గ్రామాల్లో వైకుంఠధామాలు, నర్సరీలు, మొక్కల పెంపకం, మురుగునీటి కాలువలు, రోడ్లు తదితర మౌలిక వసతులను అభివృద్ధి చేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన వసతులను ప్రస్తుత ప్రభుత్వం సక్రమంగా నిర్వహించకపోవడంతో అవి నిరుపయోగంగా మారుతున్నాయని విమర్శించారు. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అమలు సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను ఆకట్టుకుని అధికారంలోకి వచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు.

### స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుంది

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్వ వైభవాన్ని సాధించడం ఖాయమని బాజిరెడ్డి గోవర్ధన్ ధీమా వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిపై నిరంతరం పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ బలం కార్యకర్తలేనని, ప్రజా సమస్యలపై పోరాడితే ప్రజల మద్దతు తప్పకుండా లభిస్తుందని అన్నారు.

### కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుంది

బీఆర్ఎస్ నాయకుడు మోరల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

### భారీగా హాజరైన పార్టీ శ్రేణులు

కార్యక్రమంలో మండల నాయకులు నర్సింలు గౌడ్, టేకుర్ల సాయిలు, మెగావత్ భాస్కర్, అక్తర్, కృష్ణ, భూమయ్య, రాము, మోసిన్ బాబు, లక్ష్మణ్, భాస్కర్, అల్లం గంగారం, సుంచు శేఖర్, నాగరాజు, గంపల శంకర్, వెంకట్, వివిధ మండలాల పార్టీ సీనియర్ నాయకులు మోచి గణేష్, ఎజాజ్, గాండ్ల మధు, గోపిరెడ్డి, కిషన్, నవీన్, తెల్ల రవి, అఖీమ్, బాలకృష్ణ, సంజీవ్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిధుల విడుదల నిల్

**హైదరాబాద్ :** 'ప్రజల పనియే పాలకుని పని. ప్రజల సుఖమే పాలకుని సుఖం. ప్రజల ప్రియమే పాలకుని ప్రియం. ప్రజల హితమే పాలకుని హితం'.. ఇవీ మహాభారతం అనుశాసనిక పర్వంలో చెప్పిన రాజనీతి హితవచనాలు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వీటిని ఆచరణలో తూచా తప్పకుండా అమలు చేశారు. సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారు. పేద, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఆసరా పెన్షన్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబీమా, రైతుబంధు తదితర వినూత్న, విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టి సంక్షేమానికి కొత్త నిర్వచనం చెప్పారు.దేశానికి కొత్తదారిని చూపారు. కానీ.. ఇప్పుడు కాంగ్రెస్ వెయ్యి రోజుల్లోనే పరిస్థితి తారుమారయ్యింది. ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, చేవెళ్ల, కామారెడ్డి, మైనారిటీ తదితర డిక్లరేషన్ల పేరిట సర్కార్ అరచేతిలో వైకుంఠం చూపించింది. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మొండిచేయి చూపుతున్నది. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో సంక్షేమ శాఖలు సంక్షోభంలో కూరుకుపోయాయి. దేశానికి దిక్సూచిలా నిలిచిన కేసీఆర్ పథకాలు ఒక్కొక్కటిగా అటకెక్కుతున్నాయి. అమలు చేస్తున్న స్కీములకు అత్తెసరు నిధులను కేటాయించడమేగాక, అవీ విడుదల చేయని దుస్థితి నెలకొన్నది. చేవెళ్ల, కామారెడ్డి డిక్లరేషన్లు ఉత్తముచ్చటగా మిగిలాయి. మైనారిటీ డిక్లరేషన్ బోగస్‌గా మారింది. రుణాల మంజూరు, ఉపాధి, నైపుణ్య శిక్షణలకు నిధుల్లేక కార్పొరేషన్లు కునారిల్లిపోతున్నాయి. కొత్త పథకాల జాడ లేదు. ఉన్న పథకాలకు దిక్కులేదు. గురుకులాలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. బంగారు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు అర్ధంతరంగా ప్రాణాలు విడుస్తున్నారు. సంక్షేమ శాఖలకు కీలక అధికారులు లేకపోవడంతో పాలన గాడి తప్పింది. పథకాల అమలు గతితప్పింది. సంక్షేమ రంగం కాస్తా సం'క్షామ'రంగంగా మారిపోయింది.

### కార్పొరేషన్లన్నీ నిర్వీర్యం

కార్పొరేషన్ల ఏర్పాటుపై కాంగ్రెస్ హామీలు ఉత్తమాటలుగా మిగిలిపోయాయి. బీసీ కులాల సమగ్రాభివృద్ధికి కార్పొరేషన్లను ఏర్పాటు చేసి యువతకు రూ.10లక్షల వరకు పూచీకత్తు లేకుండా, వడ్డీలేని రుణాలను అందిస్తామంటూ పార్లమెంట్ ఎన్నికల ముందు హడావుడిగా పలు కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. కానీ గడిచిన వెయ్యిరోజుల్లో కార్పొరేషన్లకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ఏర్పాటు చేసిన 8 బీసీ కులాలు రజక, నాయీబ్రాహ్మణ, వడ్డెర, సగర (ఉప్పర) వాల్మీకి బోయ, కృష్ణబలిజ, భట్రాజ్, కుమ్మరి ఫెడరేషన్లను సైతం కార్పొరేషన్లుగా మార్చాలని నిర్ణయించినా ఇప్పటికీ ఉత్తర్వులు రాలేదు. మాల, మాదిగలకు, ఎస్సీ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తామని చెప్పినా ఆచరణకు నోచుకోలేదు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ 2025-26 సంవత్సరానికి సంబంధించి రూ.863 కోట్లతో ఎస్సీ యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయడంతోపాటు, 80వేల మంది నుంచి దరఖాస్తులను స్వీకరించినా ఇప్పటికీ అమలుకు నోచుకోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ట్రైకార్ ద్వారా గిరిజనులకు సబ్సిడీ రుణాలను మంజూరు చేసింది. 30 వేల మందిని లబ్ధిదారులుగా గుర్తించి రూ.265 కోట్లను సబ్సిడీ రుణాలుగా అందివ్వాలని నిర్ణయించింది. బీఆర్ఎస్ హయాంలోనే 45.81కోట్లు విడుదల చేసింది. మిగతా రూ.219.19 కోట్లను ఇప్పటికీ ఇవ్వడం లేదు.

రాజీవ్ యువవికాసం స్కీమ్ కింద దరఖాస్తులు తీసుకుని ఏడాదిన్నర గడిచినా అతీగతీ లేకుండా పోయింది. దాదాపు 16.27లక్షల మంది యువత ఎదురు చూస్తున్నారు.

రాష్ట్ర ఏర్పాటు నాటికి తెలంగాణ సమాజం చిన్నాభిన్నమై, దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నది. ముఖ్యంగా సంక్షేమ రంగం కునారిల్లింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తొలి ప్రాధాన్యతగా సంక్షేమ కార్యక్రమాలను ఎంచుకున్నారు. దళితులు, గిరిజనులు, బీసీలు, మైనారిటీలు, దివ్యాంగులు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, కార్మికులు.. ఇలా సబ్బండవర్గాల కోసం మానవీయకోణంలో ఆలోచించారు. అనేక వినూత్న, విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టారు. విద్య, వైద్యంతోపాటు సామాజిక భద్రత పథకాలతో భరోసా కల్పించారు.

## ఉత్తమ ఉపాధ్యాయులతో ప్రధాని మోదీ భేటీ

**విద్యారంగ సేవలను కొనియాడిన ప్రధాని..**

**జాతీయ అవార్డు గ్రహీతలకు అభినందనలు**



**గాంధారి, సెప్టెంబరు 6 (ప్రజాజ్యోతి)** దేశ భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 2026 సంవత్సరానికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలకు ఎంపికైన ఉపాధ్యాయులతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా విద్యారంగంలో విశేష సేవలందించిన ఉపాధ్యాయులను అభినందించి, వారి కృషిని కొనియాడారు.అవార్డు గ్రహీతలు విద్యార్థుల అభ్యున్నతికి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, బోధనా అనుభవాలు, విద్యారంగంలో సాధించిన విజయాలను ప్రధానితో పంచుకున్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేలా నూతన బోధనా విధానాలను ప్రోత్సహించాలని ప్రధాని సూచించారు. దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు అత్యంత విలువైనవని పేర్కొన్నారు.కాగా, 2026 సంవత్సరానికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయురాలి పురస్కారానికి తెలంగాణ రాష్ట్రం నుంచి కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రానికి చెందిన భవానీ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమె జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల కార్యక్రమంలో పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. గాంధారి మండలానికి చెందిన ఉపాధ్యాయురాలు జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపికై, ప్రధాని మోదీతో సమావేశం కావడం పట్ల స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది. విద్యారంగంలో ఆమె అందిస్తున్న సేవలకు ఇది గొప్ప గుర్తింపుగా పలువురు పేర్కొన్నారు.

## ఘనంగా లబానా ఆరాధ్య దైవం శ్రీ బాలాజీ పండుగ

**ముఖ్య అతిథులుగా సిఎం సహాయనిధి చైర్మన్ రామేశ్వర్ నాయక్, రామ్‌సింగ్ మహారాజ్.. సంప్రదాయ పూజలు, ప్రత్యేక నైవేద్యాలు**



**గాంధారి, సెప్టెంబరు 06 (ప్రజాజ్యోతి)** లబానా సమాజ ఆరాధ్య దైవం శ్రీ బాలాజీ పండుగను ఆదివారం గాంధారి మండలంలోని లబానా తాండాల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా ఆయా తాండాలు పండగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. గాంధారి మండలంలోని గుర్జాల్‌తాండ, చేద్మల్‌తాండ, లింగంపేట మండలంలోని కొండాపూర్‌తాండ, వర్ని మండలంలోని సిద్ధాపూర్‌తాండ తదితర ప్రాంతాల్లో లబానా సమాజీయులు సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.గుర్జాల్, చేద్మల్‌తాండల్లో జరిగిన వేడుకలకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చైర్మన్ రామేశ్వర్ నాయక్, ఇంద్రవెల్లి రామ్‌సింగ్ మహారాజ్ ముఖ్య అతిథులుగా హాజరై శ్రీ బాలాజీకి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.శ్రీ బాలాజీ పండుగను పురస్కరించుకుని మహిళలు, పురుషులు ఉదయం నుంచే ఉపవాస దీక్షలు చేపట్టారు. సంప్రదాయ వస్త్రధారణలో 'ఖేల్ ఖుద్' నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీ బాలాజీకి నెయ్యితో ప్రత్యేకంగా తయారు చేసిన మాల్‌పూరిని ప్రధాన నైవేద్యంగా సమర్పించారు. అగ్నిహోమం నిర్వహించి కొబ్బరికాయలు, అగరబత్తులు సమర్పించారు. అనంతరం లబానా భాషలో బాలాజీ హారతి పాటలు ఆలపించారు.ప్రత్యేక పూజలు ముగిసిన అనంతరం భక్తులు ఉపవాస దీక్షలను విరమించారు. వేడుకలకు హాజరైన బంధుమిత్రులకు శ్రీ బాలాజీకి సమర్పించిన మాళ్ పూరి ప్రసాదాన్ని వడ్డించారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని లబానా నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సమాజ్ అధ్యక్షుడు తాన్‌సింగ్ నాయక్, గోతి సాయిమాల్ నాయక్, తిప్పారం బిసన్ నాయక్, పెంటయ్య నాయక్, అమర్‌సింగ్ నాయక్, రాతిరామ్ నాయక్, సర్పంచ్ దేవిసింగ్ నాయక్‌తో కొండాపూర్ తాండ లో మంజ రాతిరామ్ నాయక్, పాటు పలువురు లబానా నాయకులు, గ్రామస్తులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కబడ్డీలో సత్తా.. తెలంగాణా కబడ్డీ అకాడమీకి అర్జున్ ఎంపిక

**గాంధారి, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి)** కబడ్డీలో ప్రతిభ కనబరుస్తున్న గాంధారి మండలానికి చెందిన భూక్యా అర్జున్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలోని కబడ్డీ అకాడమీకి ఎంపికయ్యాడు. మహబూబ్‌నగర్ జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన అకాడమీకి జూలై 25, 26 తేదీల్లో నిర్వహించిన ఎంపిక పోటీల్లో శారీరక దారుఢ్యం, కబడ్డీ నైపుణ్యం ఆధారంగా అర్జున్‌ను ఎంపిక చేశారు.అర్జున్ గాంధారి మండలం లోని పేట్‌సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి, ప్రస్తుతం గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇప్పటికే జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన అర్జున్.. భవిష్యత్‌లో దేశానికి ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యంగా కబడ్డీలో రాణిస్తున్నాడని వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు.అకాడమీకి ఎంపికైన అర్జున్‌ను జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, మండల ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# శుభకార్యాల్లో పాల్గొన్న పోచారం శ్రీనివాసరెడ్డి





**నియోజకవర్గ వ్యాప్తంగా పలు కార్యక్రమాలకు హాజరు**
**కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పోచారం**

**బాన్సువాడ, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 6:** బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో ఆదివారం పలు శుభకార్యాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్‌రెడ్డి హాజరై ఆయా కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు.

### బోర్లం క్యాంప్‌లో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం క్యాంప్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ జగదంబ దేవి, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, శ్రీ రామారావు మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలకు పోచారం శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

### బారడి పోచమ్మకు బోనం సమర్పణ

పాత బాన్సువాడలో నిర్వహించిన బారడి పోచమ్మ బోనాల పండుగలోనూ పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. బోనం ఎత్తుకుని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. బోనాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు.

### భావన--సూర్యలకు ఆశీర్వాదం

వర్ని మండల కేంద్రంలోని సీసీడీ ఫంక్షన్ హాల్‌లో శ్రీ రెడ్డి రాజు మనుమరాలు భావన వివాహ నిశ్చితార్థ వేడుకకు పోచారం శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. కాబోయే వధూవరులు భావన--సూర్యలను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అభినందనలు తెలిపారు.

### నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొని..

కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామ సర్పంచ్ శ్రీ గంగారం నూతనంగా నిర్మించుకున్న గృహ ప్రవేశ మహోత్సవానికి పోచారం శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. కుటుంబ సభ్యులను కలిసి నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. వారి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

అదేవిధంగా బీర్కూర్ మండలం తిమ్మాపూర్ మాజీ ఎంపీటీసీ దికొండ మురళి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి కూడా పోచారం శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. కుటుంబ సభ్యులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### చిన్నారి ఆద్య పుట్టినరోజు వేడుకలకు హాజరు

బాన్సువాడ పట్టణంలోని హాసిని ప్రియ ఫంక్షన్ హాల్‌లో తన సమీప బంధువులు, అంకోల్ గ్రామానికి చెందిన పరిగే సంజీవరెడ్డి మనుమరాలు ఆద్య పుట్టినరోజు వేడుకల్లో పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. చిన్నారి ఆద్యను ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించి చిన్నారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

### నిజామాబాద్‌లో కట్స్ సోషల్ రెస్టారెంట్ ప్రారంభం

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో తన వ్యక్తిగత సహాయకులు (పీఏ) పాతూరి లక్ష్మారెడ్డి కుమారుడు అనూప్‌రెడ్డి, ఆయన స్నేహితులు నూతనంగా ఏర్పాటు చేసిన జఖురూ ాూజ×ూూ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పోచారం శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. రెస్టారెంట్‌ను ప్రారంభించి అనూప్‌రెడ్డి, ఆయన స్నేహితులకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

### ప్రజలతో మమేకమైన పోచారం

నియోజకవర్గ పరిధిలో ఒకే రోజు వివిధ ప్రాంతాల్లో జరిగిన ఆధ్యాత్మిక, కుటుంబ, సామాజిక కార్యక్రమాల్లో పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొనడంతో ఆయా ప్రాంతాల్లో సందడి నెలకొంది. శుభకార్యాలకు హాజరై కుటుంబ సభ్యులను అభినందించడం, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా ప్రజలతో ఆయన సన్నిహితంగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమాల్లో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు సభ్యుల ముఠా అరెస్ట్

**--హైవే లపై లారీలు టిప్పర్ల నుంచి డీజిల్ చోరీ**
**--వివరాలు వెల్లడించిన ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు**




**సదాశివనగర్, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హైవేలు, రహదారుల పక్కన పార్క్ చేసి ఉంచిన లారీలు, టిప్పర్ వాహనాల నుంచి డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల ముఠాను సదాశివనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు అని ఎస్సై పుష్పరాజ్. ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై పుష్పరాజ్. తెలిపిన వివరాల ప్రకారం ఫిర్యాదుదారు అహ్మద్ ఖాన్, తండ్రి: అబ్దుల్ రోషన్ ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, గుర్తుతెలియని వ్యక్తులు షెడ్ తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి అశోక్ లేలాండ్ టిప్పర్ వాహనం నెంబర్ ూ12ఖజు1882 గల డీజిల్ ట్యాంక్ నుంచి సుమారు 120 లీటర్ల డీజిల్‌ను దొంగిలించినట్లు సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు. పర్యవేక్షణలో సదాశివనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీరయ్య, సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల గుర్తింపు దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల ఫుటేజీ, సాంకేతిక పరిజ్ఞానం, స్థానిక సమాచారాన్ని ఉపయోగించి పోలీసులు నిందితుల కదలికలపై నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో 05.09.2026 రాత్రి సుమారు 11:30 గంటలకు నిందితులు మరోసారి డీజిల్ దొంగతనానికి ఇన్నోవా వాహనంలో బయలుదేరారు. అనుమానాస్పదంగా ఉన్న వాహనాన్ని పోలీసులు గుర్తించగా, పోలీసులను గమనించిన నిందితులు వాహనంతో పారిపోవడానికి ప్రయత్నించారు. పోలీసులు వెంటాడి 06.09.2026 ఉదయం సుమారు 07:30 గంటలకు తిర్మాన్ పల్లి రోడ్డుపై ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా, హైవేలపై పార్క్ చేసిన లారీలు, టిప్పర్ల నుంచి డీజిల్ దొంగతనాలకు పాల్పడటంతో పాటు గతంలో పలు ప్రాంతాల్లో జరిగిన డీజిల్ దొంగతనాల్లో కూడా తమ ప్రమేయం ఉన్నట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.

**కేసు వివరాల్లోకి వెళ్తే :--**

పోలీసుల దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం, ముగ్గురు నిందితులు ఒక ముఠాగా ఏర్పడి అక్రమంగా డబ్బు సంపాదించి విలాసవంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో డీజిల్ దొంగతనాలకు పాల్పడేవారు. హైవేలు, రహదారుల పక్కన పార్క్ చేసి ఉన్న లారీలు, టిప్పర్ వాహనాలను లక్ష్యంగా చేసుకునేవారు. ముఖ్యంగా తమ ప్రాంతానికి చెందిన వాహనాలను కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన లారీలు, దూర ప్రాంతాల్లో పార్క్ చేసిన వాహనాలను గుర్తించి రాత్రివేళల్లో దొంగతనాలకు పాల్పడేవారు. వాహనాల ఫ్యూయల్ ట్యాంకుల తాళాలను పగులగొట్టి, పైపు సహాయంతో డీజిల్‌ను బయటకు తీసి 35 లీటర్ల క్యాన్లలో నింపుకుని తరలించేవారు. దొంగిలించిన డీజిల్‌ను హైదరాబాద్‌కు చెందిన మునీర్ అనే వ్యక్తికి ఒక్కో క్యాన్‌కు సుమారు రూ.2,500/- చొప్పున విక్రయించేవారు. డీజిల్ క్యాన్లను సులభంగా తరలించేందుకు ఇన్నోవా వాహనం వెనుక సీట్లను తొలగించి, క్యాన్లు మరియు ఇతర సామగ్రిని తరలించేందుకు అనుకూలంగా వాహనాన్ని ప్రత్యేకంగా మార్పులు చేసుకున్నారు.

**అరెస్టైన నిందితులు :--**

ఏవన్1 -- వర్త్య రవి నాయక్ (32) మియాపూర్, హైదరాబాద్.

ఎటు2 -- లంబాడి శంకర్ అలియాస్ (సక్రియా) మెగావత్ శంకర్ (23) మియాపూర్, హైదరాబాద్.

ఎ త్రి3 -- శ్రీనివాస్ చవాన్ (27) -- రంగారెడ్డి జిల్లా.

గతంలోనూ పలు ప్రాంతాల్లో డీజిల్ దొంగతనాలకు పాల్పడేవారు.

దర్యాప్తులో నిందితులు గతంలో నాగర్‌కర్నూల్, కేశంపేట, నారాయణపేట, కలికొండ, కోస్గి పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా డీజిల్ దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడైంది.

అదేవిధంగా 2025, 2026 సంవత్సరాల్లో సదాశివనగర్, చౌటుప్పల్, చిట్యాల, తూప్రాన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన డీజిల్ దొంగతనాల్లో కూడా వీరి ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది.

2026 మార్చి మొదటి వారంలో మర్కల్ ఎక్స్ రోడ్ వద్ద పార్క్ చేసి ఉన్న తమిళనాడుకు చెందిన లారీ నుంచి సుమారు 300 లీటర్ల డీజిల్ దొంగిలించినట్లు నిందితులు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.

03.09.2026న టిప్పర్ నుంచి 120 లీటర్ల డీజిల్ చోరీ

03.09.2026 రాత్రి 14 ఎక్స్ రోడ్ వద్ద ఉన్న పార్కింగ్ ప్రదేశంలోకి నిందితులు ప్రవేశించి, అక్కడి తాళాన్ని పగులగొట్టి లోపలికి వెళ్లారు.

అక్కడ పార్క్ చేసి ఉన్న ూ12ఖజు1882 నంబర్ గల టిప్పర్ వాహనం ఫ్యూయల్ ట్యాంక్ నుంచి సుమారు 120 లీటర్ల డీజిల్‌ను దొంగిలించి పరారైనట్లు దర్యాప్తులో వెల్లడైంది.

స్వాధీనం చేసుకున్న వస్తువులు

మార్పులు చేసిన టయోటా ఇన్నోవా వాహనం -- 1 సెల్‌ఫోన్లు -- 3

డీజిల్ క్యాన్లు -- 20

డీజిల్ బయటకు తీసేందుకు ఉపయోగించే పైపు -- 1 వేర్వేరు నంబర్ ప్లేట్లు -- 3 నగదు -- రూ.3,000 రూపాయలు

స్వాధీనం చేసుకున్న వస్తువులను పంచనామా నిర్వహించి పోలీసుల ఆధీనంలోకి తీసుకున్నారు.

డీజిల్ దొంగతనాల ముఠాను గుర్తించి అరెస్ట్ చేయడంలో సమన్వయంతో, సమర్థవంతంగా పనిచేసిన సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్. కానిస్టేబుల్ అజార్, శంకర్, సిపిఎస్ కానిస్టేబుల్ జొన్నల రవి. శ్రీనివాస్ లను జిల్లా ఎస్పీ అభినందించారని ఎల్లారెడ్డి డిఎస్పి తెలిపారు.

ౖ10:05 జూఎ, 06/09/2026ౠ ం91 70951 49618: ఇంకా ఏమైనా ఫోటో జోడించి ఈ వార్త హైలెట్ చేయగలరు

## రూ.4 వేల పెన్షన్ ఎప్పుడు ఇస్తావ్..
## వృద్ధుడి ప్రశ్నకు కాంగ్రెస్ ఎమ్మెల్యే రియాక్షన్ ఇదే.

420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన విషయం తెలిసిందే. కాంగ్రెస్ సర్కార్ 1000 రోజుల విఫలపాలనపై ఇప్పటికే బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతోంది. కాగా కాంగ్రెస్ హామీల పరిస్థితి ఎలా ఉందో తెలియజేసే వీడియో ఇది. రూ.4 వేల పెన్షన్ ఎప్పుడు ఇస్తావ్ అంటూ వృద్ధుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేను నిలదీశాడు. అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల సంబరాల కార్యక్రమం నిర్వహించింది.

## స్కూల్ క్రికెట్ టోర్నమెంట్‌కు
## బీకేసీఏ క్రీడాకారుల ఎంపిక

**కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం క్రికెట్ అకాడమీకి చెందిన ముగ్గురు ప్రతిభావంతులైన క్రీడాకారులు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్-16 స్కూల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికై జిల్లా స్థాయిలో సత్తా చాటారు. కే. మేఘ శర్వాన్ పి. జై గణేష్ రెడ్డి ఎ. సాయి సాకేత్‌లు తమ ప్రతిభను ప్రదర్శించి ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. సోమవారం నుండి ప్రారంభం కానున్న టోర్నమెంట్‌లో వీరు ఉమ్మడి ఖమ్మం జిల్లా మొదటి జట్టు తరఫున బరిలోకి దిగనున్నారు.

## కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో విధ్వంసం
## ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల



**కోరుట్ల రూరల్ :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ పల్లెలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అధ్వాన స్థితికి చేరుకున్నాయని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని ఐలాపూర్ లాపూర్ గ్రామంలో పల్లెల విద్యాభివృద్ధి, పడకేసిన పారిశుధ్యానికి నిరసనగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ వైఫల్యాలను, పల్లెల పట్ల చూపుతున్న నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు. దేశంలో దాదాపు 6.5 లక్షల గ్రామాలు ఉంటే, ఉత్తమ గ్రామాల విభాగంలో కేంద్రం ప్రకటించిన 40 అవార్డుల్లో ఏకంగా 13 అవార్డులు (33 శాతం) సాధించి తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. నాడు కేసీఆర్ నాయకత్వంలో 'పల్లె ప్రగతి' ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, వైకుంఠ ధామాలు ఏర్పాటు చేసి పరిశుభ్రతకు పెద్దపీట వేశారని కొనియాడారు. కానీ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వాటా నిధులు రూపాయి కూడా విడుదల చేయకపోవడంతో పల్లె ప్రకృతి వనాలు ఎండిపోయి, పారిశుధ్యం లోపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నాటిన 250 కోట్ల మొక్కలను సంరక్షించాల్సింది పోయి, అభివృద్ధి పనుల పేరిట చెట్లను విచక్షణారహితంగా నరికివేస్తున్నారని ఆరోపించారు. 420 హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్కు ప్రజలే బుద్ధి చెప్తాన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇవ్వాలన్నారు. ?తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని, గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసి పల్లెల అభివృద్ధిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, మండల అధ్యక్షుడు నత్తి రాజ్ కుమార్. నియోజకవర్గం బి ఆర్ ఎస్ శ్రేణులు ప్రజలు పాల్గొన్నారు

## ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
## ముత్యాల బలరాం రెడ్డి




**ధర్మారం :** ప్రజలను మోసగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నయవంచన పాలన చేస్తుందని నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి వెయ్యి రోజుల విఫల పాలనపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో ఊరూరా ఆదివారం కాంగ్రెస్ ఎన్నికల గ్యారెంటీ కార్డులను ఊరూరా పంపిణీ చేశారు. ధర్మారం మండల కేంద్రంలో నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ బలరాం రెడ్డి, పార్టీ పట్టణ శాఖ మాజీ అధ్యక్షుడు తుమ్మల రాంబాబు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ నాయకులు బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బలరాం రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ పాలనలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. 420 హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క బతకాన్ని సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజలను మోసగించిందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిన సీఎం రేవంత్ రెడ్డి పొద్దున లేస్తే కేవలం మాజీ సీఎం కేసీఆర్ పైనే ఆరోపణలు చేస్తూ ప్రజా పాలన పేరుతో దగా పాలన చేస్తున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుంటే రాబోయే కాలంలో ఆ పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదని బలరాం రెడ్డి హెచ్చరించారు. నంది మేడారంలో పార్టీ మాజీ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలలో ధర్మారం మాజీ ఎంపీటీసీ కాంపల్లి చంద్రశేఖర్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కోమటిరెడ్డి మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆవులత, నాయకులు దేవి నలిని కాంత్, దేవి వంశీకృష్ణ, కూరపాటి శ్రీనివాస్, నాడెం శ్రీనివాస్, సల్వాజీ మాధవరావు ,గంధం తిరుపతి, అమరపల్లి నారాయణ, వేల్పుల కుమార్, కాంపల్లి అపర్ణ, ఈర్ల వనిత, కల్లేపల్లి లింగయ్య, ఆవుల వేణు, గాండ్ల నర్సయ్య, అయితే వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ శ్రేణుల జోలికొస్తే ఊరుకోం..
## పోలీసులకు మాజీ మంత్రి పువ్వాడ హెచ్చరిక



**జూలూరుపాడు :** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నేతల ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గం జూలూరుపాడులో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో విధులు నిర్వహించారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కొందరు పోలీసులు హింసను ప్రేరేపించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రస్తుతం అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి, తప్పుడు చర్యలకు పాల్పడుతున్న పోలీసు అధికారులు, సిబ్బందిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. తప్పుడు పనులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సరైన విధులు నిర్వహించి తగిన రీతిలో పనిచేయాలని పోలీసులకు హితవు పలికారు.

## బిజినెస్

### భారీగా బ్యాంకు ఉద్యోగాలు..




దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగార్థులకు తీపి కబురు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026--27లో సుమారు 11,000 నుంచి 12,000 మంది ఉద్యోగులను నియమించుకోవాలని బ్యాంకు లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విషయాన్ని ఎస్బీఐ చైర్మన్ సీఎస్ శెట్టి తెలిపారు. క్లరికల్, ఆఫీసర్ కేడర్లలోనే ప్రధానంగా నియామకాలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. నియామకాల సంఖ్యలో కొంత మార్పు ఉండొచ్చని శెట్టి పేర్కొన్నారు. ఉద్యోగుల పదవీ విరమణలు, బ్యాంకు అవసరాలను బట్టి తుది సంఖ్య నిర్ణయిస్తామని, అయితే ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి దాదాపు 12 వేల నియామకాలు ఉండొచ్చని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈసారి నియామకాలు తగ్గడానికి ప్రధాన కారణం ఐటీ విభాగంలో గతేడాది మాదిరిగా పెద్ద సంఖ్యలో నిపుణులు అవసరం లేకపోవడమేనని ఆయన తెలిపారు.

**గతేడాది 25,633 మందికి ఉద్యోగాలు**

2025--26 ఆర్థిక సంవత్సరంలో ఎస్బీఐ మొత్తం 25,633 మందిని నియమించుకుంది. ఇందులో 4,640 మంది అధికారులు, 19,340 మంది అసోసియేట్లు, 1,653 మంది కాంట్రాక్ట్ సిబ్బంది ఉన్నారు. ముఖ్యంగా సుమారు 1,500 మంది స్పెషలిస్ట్ ఐటీ అధికారులను గతేడాది నియమించినట్లు శెట్టి చెప్పారు. మార్చి 2026 నాటికి ఎస్బీఐ మొత్తం ఉద్యోగుల సంఖ్య 2.45 లక్షలకు పైగా ఉంది.

**మరో 250 శాఖలు రావొచ్చు**

ఉద్యోగ నియామకాలతో పాటు బ్యాంకు శాఖల నెట్‌వర్క్‌ను కూడా విస్తరించేందుకు ఎస్బీఐ సిద్ధమవుతోంది. కొత్త కాలనీలు ఏర్పడుతున్న ప్రాంతాలు, వాణిజ్య కార్యకలాపాలు ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఇంకా బ్యాంకింగ్ సేవలకు అవకాశం ఉందని శెట్టి తెలిపారు. కొన్ని శాఖలను హేతుబద్ధీకరించినప్పటికీ, నెట్‌గా ఏటా 200 నుంచి 250 శాఖలు పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు.

# 11 కంపెనీలు.. 7,055 కోట్లు..

## ఈ వారం ఐపీఓలు ఇవే

ప్రైమరీ మార్కెట్‌లో ఈ వారమూ పబ్లిక్ ఇష్యూల సందడి కొనసాగనుంది. 11 కంపెనీలు మొత్తం రూ.7,055 కోట్ల నిధుల సమీకరించనున్నాయి. సెప్టెంబర్ 7-15 మధ్య దలాల్ స్ట్రీట్‌లో ఈ ఐపీఓలు సందడి చేయనున్నాయి. ఇందులో రెంటోమోజో, కరమ్‌తర ఇంజినీరింగ్, కనోహర్ ఎలక్ట్రికల్స్ వంటి కంపెనీలు ఉన్నాయి. తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయించనున్నాయి. ఐపీఓ నిధులను వ్యాపార విస్తరణకు, రుణాల చెల్లింపులకు, ఇతర కార్పొరేట్ అవసరాలకు పలు కంపెనీలు వినియోగించనున్నాయి. ఇక ఆ వివరాలను పరిశీలిస్తే..

**ఎస్‌బీఐలో కొత్తగా 12 వేల నియామకాలు!**

ప్రణవ్ కన్‌స్ట్రక్షన్స్ సెప్టెంబర్ 7న పబ్లిక్ ఇష్యూకు రానుంది. రూ. 351 కోట్ల నిధులను సమీకరించనుంది. సెప్టెంబర్ 9న ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ముగుస్తుంది. ఒక్కో షేరు ధర 118-124గా కంపెనీ నిర్ణయించింది.

కనోహర్ ఎలక్ట్రికల్స్ సెప్టెంబర్ 8న ఐపీఓకు వస్తోంది. రూ.1,056 కోట్ల నిధులను సమీకరించనుంది. ధరల శ్రేణి 601-632.

ప్రసోల్ కెమికల్స్ కూడా సెప్టెంబర్ 8న ఐపీఓకు రానుంది. ధరల శ్రేణి రూ.643-676గా కంపెనీ నిర్ణయించింది. రూ.500కోట్ల నిధులను సమీకరించనుంది. రూ.80 కోట్ల తాజా షేర్లు, రూ. 420 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు విక్రయించనున్నారు.

గ్లాస్ వాల్ సిస్టమ్స్ (ఇండియా) ఐపీఓ సెప్టెంబర్ 8న రూ.428 కోట్ల నిధుల సమీకరణకు ఐపీఓకు వస్తోంది. ఒక్కో షేరు ధర రూ.172-182గా కంపెనీ నిర్ణయించింది.

రెంటోమోజో సెప్టెంబర్ 9న ఐపీఓకు వస్తోంది. ఒక్కో షేరు ధర రూ.384-404 కంపెనీ నిర్ణయించింది. రూ.1,256 కోట్ల నిధులను సమీకరించనుంది. రూ.150 కోట్ల తాజా షేర్లు, రూ.1,106 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ఉండనున్నాయి.




కరమ్‌తర ఇంజినీరింగ్ రూ.875 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంగా సెప్టెంబర్ 9న పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. రూ.675 కోట్ల తాజా షేర్లు, రూ.200 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు ఉండనున్నాయి. ధరల శ్రేణి రూ.241-254 కంపెనీ నిర్ణయించింది.

మణిపాల్ పేమెంట్ అండ్ ఐడెంటిటీ సొల్యూషన్స్ కూడా సెప్టెంబర్ 9న ఐపీఓకు వస్తోంది. రూ.805 కోట్ల నిధులను సమీకరించనుంది. ధరల శ్రేణి రూ.322-339గా నిర్ణయించింది. ఇందులో రూ.320 కోట్ల తాజా షేర్లు, రూ.485 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు విక్రయిస్తున్నారు.

ఆర్సిల్ కంపెనీ రూ.733 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంతో సెప్టెంబర్ 9న పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఒక్కో షేర్ ధర రూ.132-139గా నిర్ణయించింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు విక్రయిస్తున్నారు.

ఎల్‌సీసీ ప్రాజెక్ట్స్ ఐపీఓ సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. రూ.427 కోట్ల నిధులను సమీకరించనుంది. ధరల శ్రేణి రూ.139-146గా కంపెనీ నిర్ణయించింది.

స్టీమ్‌హౌస్ ఇండియా రూ.414 కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంతో సెప్టెంబర్ 9న ఐపీఓకు వస్తోంది. తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లు విక్రయిస్తున్నారు. ధరల శ్రేణి ఇంకా వెల్లడించలేదు.

వీగాలాండ్ డెవలపర్స్ కంపెనీ పబ్లిక్ ఇష్యూ సెప్టెంబర్ 10న ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 15న సబ్‌స్క్రిప్షన్ ముగుస్తుంది. రూ.210 కోట్ల నిధులను ఐపీఓ నుంచి సమీకరించనుంది. ధరల శ్రేణి వెల్లడించాల్సి ఉంది.

# బ్యాంక్ అకౌంట్ లేకున్నా క్రెడిట్ కార్డు తీసుకోవచ్చా ? ఎవరికి జారీ చేస్తారు?

సార్/ మేడం మేం పలానా బ్యాంక్ నుంచి కాల్ చేస్తున్నాం. మీకు క్రెడిట్ కార్డ్ ఏమైనా కావాలా అని వారి రిప్రెజెంటెటివ్స్ అడుగుతుంటారు. అయితే క్రెడిట్ కార్డు తీసుకోవడానికి బ్యాంకులో అకౌంట్ ఉండటం అవసరమా? అంటే తప్పనిసరిగా అదే బ్యాంకులో అకౌంట్ ఉన్న వ్యక్తికే క్రెడిట్ కార్డు ఇవ్వాలనే రూల్ ఉండదు. పలు బ్యాంకులు తమ వద్ద బ్యాంక్ అకౌంట్ లేని వారికి కూడా క్రెడిట్ కార్డులు జారీ చేస్తుంటాయి. నిపుణుల ప్రకారం, బ్యాంకులు ముందుగా దరఖాస్తుదారుడి ఆదాయం ఎంత, వారు ఏ పని చేస్తారు, క్రెడిట్ స్కోర్ ఎలా ఉంది. సమయానికి బిల్ పేమెంట్ చేయగలరా లేదా అనే విషయాన్ని పరిశీలిస్తారు. ఈ విషయాల్లో క్లారిటీ వస్తే చాలు బ్యాంక్ అకౌంట్ లేకుండానే కూడా ఆ వ్యక్తికి క్రెడిట్ కార్డు జారీ చేస్తారు.

**ఎఫ్‌డీని చూసి క్రెడిట్ కార్డు జారీ**

కొన్నిసార్లు ఒక వ్యక్తికి బ్యాంక్ అకౌంట్ కూడా ఉండదు. దాంతో వారికి క్రెడిట్ హిస్టరీ కూడా ఉండదు. అలాంటి సందర్భాల్లో కొన్ని బ్యాంకులు ఎఫ్‌డీ(ఖీణ)కి బదులుగా కూడా క్రెడిట్ కార్డు జారీ చేస్తాయి. దీని ద్వారా ప్రజలకు మంచి క్రెడిట్ హిస్టరీ క్రియేట్ చేసుకునే అవకాశం లభిస్తుంది. అంటే వ్యక్తికి క్రెడిట్ కార్డు వస్తుంది. అక్కడి నుంచి ఆ వ్యక్తికి క్రెడిట్ హిస్టరీ ప్రారంభమవుతుంది.

**క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు ప్రక్రియ**

క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసేటప్పుడు ఆధార్ కార్డు, పాన్ కార్డు, అడ్రస్ ప్రూఫ్, మీ ఆదాయానికి సంబంధించిన కొన్ని అవసరమైన డాక్యుమెంట్స్ సబ్మిట్ చేయాలి. అయితే ప్రతి బ్యాంక్‌కు వారికంటూ వేర్వేరు రూల్స్, కండీషన్స్ ఉంటాయని గుర్తుంచుకోండి. చాలాసార్లు ప్రీపెయిడ్ కార్డు, క్రెడిట్ కార్డుకు ప్రత్యామ్నాయం అని ప్రజల్లో అపోహ ఉంటుంది. కానీ అందులో నిజం కాదు. ప్రీపెయిడ్ కార్డులో మీరు మీ డబ్బును ముందుగానే లోడ్ చేసి ఖర్చు చేస్తారు.

**క్రెడిట్ కార్డు, ప్రీపెయిడ్ కార్డుకు మధ్య వ్యత్యాసం ఏమిటి?**

క్రెడిట్ కార్డు, ప్రీపెయిడ్ కార్డు 2 వేర్వేరు రకాల కార్డులు అని గ్రహించాలి. బిల్లులు సకాలంలో చెల్లిస్తూ క్రెడిట్ కార్డును సరిగ్గా ఉపయోగిస్తే మీ క్రెడిట్ స్కోర్ మెరుగుపడవచ్చు. అయితే ప్రీపెయిడ్ కార్డు వినియోగం క్రెడిట్ స్కోర్‌పై ఎలాంటి ప్రభావం చూపదు. ప్రీపెయిడ్ కార్డు




అంటే ముందుగానే మనీ జమ చేసే కార్డు. వినియోగదారు కార్డులో ఉన్న మొత్తాన్ని తమ అవసరాలకు తగ్గట్లుగా ఖర్చు చేయవచ్చు. క్రెడిట్ కార్డును మీ వద్ద నగదు లేకపోయినా అందులో ఉన్న లిమిట్ వరకు షాపింగ్ చేయవచ్చు. బిల్లులు పే చేసే వీలుంటుంది. అందువల్ల ప్రీపెయిడ్ కార్డును క్రెడిట్ కార్డుగా భావించవద్దు.

**క్రెడిట్ కార్డుతో జాగ్రత్త**

క్రెడిట్ కార్డును బాగా ఆలోచించి, జాగ్రత్తగా అవసరం ఉన్నప్పుడు మాత్రమే ఉపయోగించాలి. ఎంత ఖర్చు చేస్తారో, దాని బిల్ సైకిల్ సమయానికి తిరిగి చెల్లించాలి. సరిగ్గా ఉపయోగిస్తే క్రెడిట్ కార్డు అవసరమైన సమయంలో మిమ్మల్ని ఆదుకుంటుంది. క్రెడిట్ కార్డు తీసుకునే ముందు దాని వడ్డీ రేటు, వార్షిక ఫీజు, లేట్ ఫీజుతో పాటు ఇతర అన్ని ఛార్జీల గురించి పూర్తిగా తెలుసుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

# ఆ ఒక్క విజయం.. పాక్ క్రికెట్ పతనం ప్రారంభం!

పాకిస్థాన్ క్రికెట్ జట్టు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సంక్షోభానికి ఆ జట్టు మాజీ కెప్టెన్ మహ్మద్ యూసుఫ్ ఒక విచిత్రమైన కారణాన్ని చూపాడు. దుబాయ్‌లో జరిగిన 2021 ఐసీసీ టీ20 ప్రపంచ కప్ (ం20 ఔజ 2021)లో భారత్‌పై పాకిస్థాన్ 10 వికెట్ల తేడాతో గెలిచిన తర్వాత తమ జట్టు పతనం మొదలైందని అభిప్రాయపడ్డాడు. ఆ విజయం తర్వాత కొంతమంది ఆటగాళ్లు తాము ఏదో గొప్ప విజయం సాధించామని విర్రవీగారని, కెప్టెన్సీ కోసం నెలకొన్న పోటీ డ్రెస్సింగ్ రూమ్‌లో విభేదాలను సృష్టించిందని పేర్కొన్నాడు. “2021లో భారత్‌పై మేం గెలిచాం. ఆ మ్యాచ్ మాకు చాలా నష్టం కలిగించింది. ఎందుకంటే ఆ విజయం తర్వాత, తాము ఏదో గొప్ప విజయాన్ని సాధించామని కొందరు ఆటగాళ్లు భావించడం మొదలుపెట్టారు. ఆ తర్వాత ఏం చేయాలో వారికి అర్థం కాలేదు. మంచి ప్రదర్శన చేస్తున్నప్పుడు వినయంగా ఉండాలి. అహంకారంతో ప్రవర్తిస్తూ అగౌరవంగా వ్యవహరిస్తే సమస్యలు వస్తాయి. పాకిస్థాన్ క్రికెట్‌లో అటువంటి సమస్యలు చాలానే తలెత్తాయి. జట్టులోని ప్రతి ఒక్కరూ కెప్టెన్ కావాలని ప్రయత్నించారు. దాని పర్యవసానాలు ఇప్పటికీ పాకిస్థాన్ క్రికెట్‌కు నష్టం కలిగిస్తున్నాయి. భారత్‌పై విజయం తర్వాత వన్డే, టీ20 ప్రపంచ కప్‌లు, ఆసియా కప్‌లు, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో పాక్ చెత్త ప్రదర్శన చేసింది. జట్టు నుంచి మంచి ఫలితాలు రాబట్టడానికి పీసీబీ ఎన్నో ప్రయత్నాలు చేసింది. కెప్టెన్లు, కోచ్‌లు, సహాయక సిబ్బందిని మార్చింది. అయినా ఏ




ఆటగాడూ ముందుకు వచ్చి బాధ్యత తీసుకోలేదు” అని మహ్మద్ యూసుఫ్ పేర్కొన్నాడు.

2021 టీ20 ప్రపంచ కప్‌లో టీమ్‌ఇండియాతో జరిగిన మ్యాచ్‌లో 152 పరుగుల లక్ష్యాన్ని పాక్ ఒక్క వికెట్ నష్టపోకుండా ఛేదించింది. ఓపెనర్లు బాబర్ అజామ్ (68౨), మహ్మద్ రిజ్వాన్ (79౨) నాటౌట్‌గా నిలిచి జట్టుకు ఘన విజయం అందించిన విషయం తెలిసిందే. పొట్టి వరల్డ్ కప్ చరిత్రలో భారత్‌పై పాక్ గెలవడం అదే మొదటిసారి. ఇక, మహిళల క్రికెట్లో ఎన్నో ఏళ్లుగా పాకిస్థాన్‌పై తిరుగులేని ఆధిపత్యం చలాయిస్తున్న భారత జట్టు.. ఆసియా కప్‌లోనూ పైచేయి సాధించింది. శనివారం గ్రూప్-ఎలో తన చివరి మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేన 7 వికెట్ల తేడాతో పాక్‌ను చిత్తు చేసింది.

### మా అక్కలు ప్లాన్ చేస్తే మేము ఆచరిస్తాం’

మహిళల ఆసియా కప్ 2026లో భారత మహిళా క్రికెటర్ శ్రీ చరణి తన ప్రదర్శనతో అదరగొడుతుంది. శనివారం పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 4 ఓవర్లు వేసిన శ్రీ చరణి కేవలం ఏడు పరుగులు మాత్రమే ఇచ్చి మూడు కీలక వికెట్లు తీసింది. మ్యాచ్‌లో చేసిన ప్రదర్శనకు గానూ శ్రీ చరణి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కించుకుంది. అవార్డు తీసుకున్న అనంతరం శ్రీ చరణి మాట్లాడింది. 'నా ప్రదర్శన పట్ల సంతృప్తిగా ఉన్నా. మహిళల క్రికెట్ ఆడుతూ దేశానికి సేవ చేయడం గొప్ప విషయంగా భావిస్తున్నా. అయితే ప్రతీ మ్యాచ్‌కు జట్టులోని స్పిన్నర్లమంతా ఒక మీటింగ్ ఏర్పాటు చేసుకుంటాం. నాతో పాటు ప్రేమ రావత్, దీప్తి శర్మ, రాధా యాదవ్ కలిసి మ్యాచ్‌లో ఎలా బౌలింగ్ చేయాలనేది చర్చించుకుంటాం. దీప్తి, రాధా దీదీలు చెప్పే ప్రతి సలహాను మైదానంలో అమలు చేయడానికి ప్రయత్నిస్తాం. 50 వికెట్ల మార్క్‌కు ఒక్క వికెట్ దూరంలోఎ ఉన్నప్పటికీ, వాటిని నేను పట్టించుకోను. బౌలింగ్‌పైనే నా



దృష్టంతా పెట్టాలనుకుంటున్నా. ఇక నాతో పాటు బౌలింగ్‌లో వికెట్లు తీసిన ప్రేమ రావత్‌కు కూడా మంచి భవిష్యత్తు ఉంది. ఆమెది సహజమైన ప్రతిభ. ఫీల్డింగ్, బ్యాటింగ్, బౌలింగ్ అన్నీ సమానంగా ఉంటాయి. బౌలర్లకు సహకరించే వికెట్‌పై సుమారు 120 పరుగులు అనేది మంచి స్కోరు కింద లెక్కే. ఇకపై కూడా నా ప్రదర్శనను ఇలాగే కొనసాగించాలనుకుంటున్నా' అని చెప్పుకొచ్చింది. మ్యాచ్ విషయానికొస్తే పాకిస్తాన్‌పై భారత మహిళల జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 18.1 ఓవర్లలో 55 పరుగులకు ఆలౌటైంది.

## స్పోర్ట్స్

### పట్టువదలని విక్రమార్కులు.. తొలిసారి చైనా మాస్టర్స్ విజేతగా సాత్విక్ జోడీ..!




భారత డబుల్స్ ద్వయం సాత్విక్ సాయిరాజ్ -- చిరాగ్ శెట్టి ఖాతాలో మరో టైటిల్ చేరింది. చైనా మాస్టర్స్(జష్ట్రఱఅఖ మీఖరవతీం) సెమీస్‌లో సంచలన విజయంతో ఫైనల్ చేరిన ఈ జోడీ.. ఆఖరి పోరులో చైనా జంటను చిత్తు చేసింది. ఆదివారం జరిగిన ఫైనల్లో హే జీ టింగ్ -- రెన్ గ్జియాంగ్‌పై అద్భుతం విజయంతో విజేతగా నిలిచింది సాత్విక్ -- చిరాగ్ జంట. తొలి సెట్ కోల్పోయినా ఆత్మవిశ్వాసం కోల్పోకని భారత జోడీ వరసగా రెండు సెట్లలో గెలుపొందింది. దాంతో.. చైనా షట్లర్లకు నిరాశే మిగిలింది.

చైనా మాస్టర్స్‌లో సాత్విక్ సాయిరాజ్ -- చిరాగ్ శెట్టి ద్వయం ఛాంపియన్‌గా నిలిచింది. పురుషుల డబుల్స్‌లో అంచనాలు అందుకుంటూ ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత జంట ధాటికి చైనా షట్లర్లు చేతులెత్తేశారు. తొలి సెట్‌ను 11-21తో కోల్పోయిన సాత్విక్ జోడీ ఒత్తిడికి లోనవ్వలేదు. రెండో సెట్‌లో గొప్పగా ఆడి హే జీ టింగ్ -- రెన్ గ్జియాంగ్‌కు 21-13తో షాకిచ్చింది. నిర్ణయాత్మక మూడో సెట్‌లోనూ భారత ద్వయం చెలరేగింది. ఫలితంగా 21-17తో సెట్‌ను గెలుపొందడంతో పాటు టైటిల్‌నూ సొంతం చేసుకుందీ స్టార్ జోడీ. గతంలో రెండుసార్లు(2023, 2025) ఈ టోర్నీలో రన్నరప్‌గా నిలిచిన సాత్విక్ చిరాగ్ .. ఈసారి తమ కలను సాకారం చేసుకుంటూ విజేతగా నిలిచారు. మొత్తంగా ఈసీజన్‌లో వీరికి ఇది రెండో టైటిల్. ఈమధ్యే ఈ జంట సింగపూర్ ఓపెన్ సూపర్ 750 టైటిల్‌ను గెలిచింది.



# అందరిని సర్‌ప్రైజ్ చేస్తుంది

గత ఏడాది 'ఓజీ' చిత్రంతో తెలుగులో మంచి విజయాన్ని దక్కించుకుంది తమిళ సొగసరి ప్రియాంక మోహన్. తాజాగా ఈ భామ తమిళంలో మరో బంపరాఫర్‌ను సొంతం చేసుకుంది. శింబు 'అరసన్' చిత్రంలో ఆమె కథానాయికగా ఎంపికైంది. ఈ విషయాన్ని ఓ అవార్డు వేడుకలో వెల్లడించింది ప్రియాంక మోహన్. వెట్రిమారన్ ఈ చిత్రానికి దర్శకుడు. ఉత్తర చెన్నై నేపథ్యంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో అవకాశం రావడం పట్ల ప్రియాంక మోహన్ ఆనందం వ్యక్తం చేసింది. 'వెట్రిమారన్ మేకింగ్‌స్టైల్ నాకు చాలా ఇష్టం. ఆయన ఎంచుకునే కథలు కూడా వాస్తవికతను ప్రతిబింబిస్తాయి. 'అరసన్'లో నా పాత్ర మునుపెన్నడూ చూడని రీతిలో ఉంటుంది. అందరిని సర్‌ప్రైజ్ చేస్తుంది. ఈ సినిమా కోసం నేను నార్త్ చెన్నై తాలూకు యాసను నేర్చుకున్నా' అని చెప్పింది ప్రియాంక మోహన్. 'అరసన్' చిత్రంలో విజయ్ సేతుపతి, ఆండ్రియా జెరేమియా, సముద్రఖని తదితరులు కీలక పాత్రల్ని పోషిస్తున్నారు.



# గన్స్‌కి గట్స్ ఉండాలి!

అగ్ర హీరో బాలకృష్ణ నటిస్తున్న 111వ చిత్రానికి 'దాదా' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 24న ప్రేక్షకుల ముందుకురానుంది. శనివారం టైటిల్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణ మాస్ అవతారంలో గ్యాంగ్‌స్టర్ వైబ్‌తో కనిపిస్తున్నారు. 'నాకు గురిపెట్టడానికి ఒంట్లో పొగరు, వేలికి ట్రిగ్గర్ ఉంటే సరిపోదు. బుల్లెట్స్‌కి బలుపు, గన్స్‌కి గట్స్ ఉండాలి' అంటూ బాలకృష్ణ చెప్పిన సంభాషణ ఆకట్టుకునేలా ఉంది. మంచు మనోజ్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, సంభాషణలు: సాయిమాధవ్ బుర్రా, రచన-దర్శకత్వం: గోపీచంద్ మలినేని.



# మన ప్యానెల్‌దే విజయం

తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి (2026) అధ్యక్షుడిగా ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఎన్నికల్లో మన ప్యానెల్, ప్రోగ్రెసివ్ ప్యానెల్ పోటీ పడ్డాయి. మన ప్యానెల్ నుంచి సి.కల్యాణ్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా చదలవాడ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా మోహన్ వడ్లపట్ల, దామోదర ప్రసాద్, జాయింట్ సెక్రటరీలుగా అమ్మిరాజు, తుమ్మలపల్లి రామసత్యనారాయణ ఎంపికయ్యారు.ప్రపంచ పటాలు పరిశీలించండి ఏషియన్ సునీల్, మోహన్‌గౌడ్, మైత్రీ రవి, నిరంజన్ రెడ్డి, డి.ఎస్.రావు, పద్మిని, శివలెంకకృష్ణ ప్రసాద్, దానయ్య, వంశీ నందిపాటి, పల్లి కేశవరావు, శ్రీనివాసరావు, పుల్లారావు, బాపిరాజు, ఆర్.కె.గౌడ్, నయీం కార్యవర్గ సభ్యులుగా గెలుపొందారు. ఈ ఎన్నిల్లో మన ప్యానెల్ నుంచి అత్యధిక మంది సభ్యులు విజయం సాధించారు. కార్యదర్శి పదవి అంశంపై కోర్టు కేసు నడుస్తున్నది. ఈ నేపథ్యంలో ఆ ఫలితాన్ని సీల్డ్ కవర్‌లో కోర్టుకు అప్పగించనున్నారు. ఈ నెల 8వ తేదీన కార్యదర్శి ఎన్నికల ఫలితాన్ని వెల్లడించనున్నారు.

# ఎన్టీఆర్ సినిమాలో అదిరిపోయే స్పెషల్ సాంగ్.. భారీ సెట్‌లో ఇద్దరు హీరోయిన్లతో మాస్ ట్రీట్!





యంగ్ టైగర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమాపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. 'డ్రాగన్' లేదా 'బ్రూస్ లీ' అనే వర్కింగ్ టైటిల్స్‌తో ప్రచారంలో ఉన్న ఈ సినిమా ఇప్పటికే భారీ హైప్‌ను సొంతం చేసుకుంది. 'కేజీఎఫ్', 'సలార్' వంటి సినిమాలతో తనదైన యాక్షన్ బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్‌ను ఎలా చూపించబోతున్నారనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.ఇక ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఓ క్రేజీ అప్‌డేట్ ఇండస్ట్రీ వర్గాల్లో వైరల్ అవుతోంది. సినిమా కోసం ఓ భారీ స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ పాట కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రశాంత్ నీల్ సినిమాల్లో యాక్షన్ సన్నివేశాలతో పాటు భారీ విజువల్స్‌కు కూడా ప్రత్యేక స్థానం ఉంటుంది. అదే తరహాలో ఎన్టీఆర్ సినిమాకు కూడా ఆయన స్పెషల్ సాంగ్‌ను భారీ స్థాయిలో డిజైన్ చేస్తున్నట్లు టాక్.ఈ పాట కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. పాటలో కనిపించే విజువల్స్ ప్రేక్షకులకు థియేటర్‌లో మాస్ ట్రీట్ ఇచ్చే విధంగా ఉండబోతున్నాయని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.సినిమా కథ, యాక్షన్‌తో పాటు ఈ పాట కూడా హైలైట్‌గా నిలిచేలా ప్రశాంత్ నీల్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

# ఘనంగా 'మండాడి' ప్రీ రిలీజ్ ఈవెంట్..

## సినిమాపై హైప్ పెంచేసిన చిత్ర యూనిట్!




తమిళ వర్సటైల్ నటుడు సూరి, టాలీవుడ్ ట్రెండ్ సెట్టింగ్ యంగ్ హీరో సుహాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక మరియు విభిన్నమైన ఇంటెన్స్ యాక్షన్ డ్రామా 'మండాడి'. ప్రముఖ నిర్మాత ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ పతాకంపై టాలెంటెడ్ డైరెక్టర్ మతిమారన్ పుగళేంది ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. బోట్ రేసింగ్ ప్రధానాంశంగా, ఎవ్వరూ చూడని సరికొత్త సముద్రపు నేపథ్యంలో అత్యంత రిస్క్‌తో కూడిన ఛాలెంజింగ్ పరిస్థితులలో ఈ సినిమాను రూపొందించారు. ఇందులో టాలెంటెడ్ నటి మహిమా నంబియార్ కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో ప్రేక్షకులను అలరించనున్నారు. సెప్టెంబర్ 10న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతున్న తరుణంలో, చిత్ర యూనిట్ హైదరాబాద్‌లో అత్యంత ఘనంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు శివ నిర్వాణ ముఖ్య అతిథిగా విచ్చేసి సినిమా పోస్టర్లు, ప్రమోషనల్ కంటెంట్‌పై ప్రశంసలు కురిపిస్తూ యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.నగర పర్యటనలను అన్వేషించండి ఈ వేడుకలో హీరో సుహాస్ మాట్లాడుతూ.. తన సినీ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను దాటుకుంటూ ఈ స్థాయికి చేరుకున్నానని భావోద్వేగంగా పంచుకున్నారు. ఈ రోజు గురువారపు పండుగ రోజున తన ఉపాధ్యాయులు తన ముందే ఉండటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ చిత్రంలో మహిమ, రవీంద్ర విజయ్, సూరిల అభినయం సినిమాకు ప్రధాన ప్రాణంగా నిలుస్తాయని, ఇదొక వినూత్న థియేట్రికల్ అనుభూతిని ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తమిళ నటుడు సూరి తనదైన శైలిలో మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు తనపై చూపిస్తున్న ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే తను అనర్గళంగా తెలుగు మాట్లాడటానికి ప్రయత్నిస్తానని చెప్పి అందరినీ నవ్వించారు. సుహాస్‌తో కలిసి పనిచేయడం తనకు ఎంతో తృప్తినిచ్చిందని, బోట్ రేసింగ్ మరియు యాక్షన్ ఎపిసోడ్స్ ఆడియన్స్‌కు సరికొత్త లోకాన్ని పరిచయం చేస్తాయని పేర్కొన్నారు. ఈ వేడుకలో పాల్గొన్న ఇతర నటినటులు, సాంకేతిక నిపుణులు మాట్లాడుతూ.. సముద్రపు అలల మధ్య, ప్రాణాలకు తెగించి ఈ సినిమాను ఎంతో కష్టపడి షూట్ చేశామని తెలిపారు. ముఖ్యంగా మైత్రి మూవీ మేకర్స్ అధినేత నవీన్ తమకు అందించిన అనూహ్య సహకారాన్ని, ఓటీటీ డీల్స్‌లో ఆయన చేసిన మేలును ప్రొడ్యూసర్ ఎల్రెడ్ కుమార్ కృతజ్ఞతాపూర్వకంగా గుర్తుచేసుకున్నారు. ఈ ఈవెంట్‌కు స్పెషల్ గెస్ట్‌గా విచ్చేసిన ప్రముఖ డైరెక్టర్ శివ నిర్వాణ మాట్లాడుతూ.. 'మండాడి' చిత్రంలోని కొన్ని కీలక సన్నివేశాలు, రషెస్ చూసినప్పుడే ఈ సినిమా ఘనవిజయం సాధించడం ఖాయమని ఫిక్స్ అయ్యానని, భవిష్యత్తులో ఈ చిత్రానికి జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు దక్కుతాయని జోస్యం చెప్పారు. మరో అతిథిగా విచ్చేసిన హిట్ డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ.. సముద్రంలో బోట్ షాట్స్ తీయడంలోని కష్టాలను ప్రస్తావిస్తూ, సినిమా మొత్తం సముద్రంలోనే తెరకెక్కించడం సాహసోపేతమని, ఇందుకు యూనిట్ అంకితభావాన్ని కొనియాడాలని అన్నారు. మొత్తానికి, విభిన్నమైన కథాంశంతో, పవర్‌ఫుల్ యాక్షన్ ఎమోషన్స్‌తో, బోట్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌తో రాబోతున్న 'మండాడి' సినిమా సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి!

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967